నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29^{0}
కనిష్ఠం 14^{0}

నాగర్‌కర్నూల్

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntngkl.com పేజీలు : 16



- 'స్వచ్ఛ సర్వేక్షణ్' ఎంపికకు కృషి
- సిద్ధమవుతున్న నాగర్‌కర్నూల్ పట్టణం
- బహిరంగ మలమూత్ర విసర్జనకు చెక్
- కొనసాగుతున్న అవేర్నెస్ కార్యక్రమాలు
- చెత్త కుండీల వద్ద ముగ్గులు వేసి అవగాహన
- తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ
- తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీకి ప్లాంటేషన్
- రేపు కందనూలులో ఢిల్లీ బృందం పర్యటన

సెంటర్ స్ప్రెడ్‌లో..

మనసున్న మారాజు.. మోహన్‌రావు

- జిల్లా పరిషత్ పాఠశాలకు రూ.15 లక్షల వరకు ఖర్చు
- రూ.8 లక్షలతో ఆడిటోరియం నిర్మాణం
- రూ.2 లక్షలతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు
- పేద విద్యార్థులకు అనునిత్యం సాయం
- పదో తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం
- మార్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభ్యున్నతికి మోహన్‌రావు దాతృత్వం

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఆదివారం ప్రత్యేకం Sunday Special

ఇంట్లో ధనం కుప్పలుగా మూలుగుతున్నా..అందులో వీసమెత్తుకూడాఇతరులకు సహాయం చేయని వారు కోకొల్లలు.. డబ్బు సంపాదించి పెద్ద హోదాలో ఉండి పుట్టిపెరిగిన గ్రామాన్ని పట్టించుకోని వారు కూడా చాలా మందే ఉంటారు.. సంపాదించిన దానిలో కుటుంబ అవసరాలకు మినహాయించుకుని.. మిగతాది కని పెంచిన ఊరుకు, విద్యనందించిన పాఠశాలకు కేటాయించిన వారు ఎవరైన ఉన్నారంటే.. కచ్చితంగా కోవూరు మోహన్‌రావు పేరు చెప్పక తప్పదు. ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందినప్పుడు వచ్చిన పొదుపు మొత్తం రూ.20లక్షల్లో రూ.10 లక్షలను తన భార్యకు ఇచ్చి మిగతా రూ.10 లక్షల రూపాయలను పాఠశాల అభివృద్ధికే కేటాయించిన గొప్ప మనసున్న మనిషి. ఇప్పటికీ పాఠశాల అభ్యున్నతి కోసం సహాయం చేస్తూనే ఉన్న మోహన్‌రావుపై 'నమస్తే తెలంగాణ' ఆదివారం ప్రత్యేకం.

- కల్వకుర్తి, నమస్తే తెలంగాణ



విద్యార్థినికి బ్యాగు అందజేస్తున్న మోహన్‌రావు దంపతులు



స్వచ్ఛత వైపు.. కందనూలు

స్వచ్ఛ.. సర్వేక్షణ్

" చెత్తశుద్ధికై... చిత్తశుద్ధితో కదులుదాం ! పట్టణ పరిశుభ్రత... ప్రతి పౌరుని బాధ్యత..! పరిసరాల పరిశుభ్రత...మన ఆరోగ్యానికి భద్రత..!!

పారిశుద్ధ్య సైనికులే మన ఆరోగ్యానికి, సంతోషానికి కారణం... వారికి సహకరిద్దాం.. స్వచ్ఛ నాగర్‌కర్నూల్‌ను సాధిద్దాం.. " అనే నినాదంతో అడుగులు వేస్తున్నారు నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ అధికారులు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు కందనూలు సిద్ధమవుతోంది. బహిరంగ మూత్ర విసర్జనకు చెక్ పెట్టేందుకు నగర పంచాయతీ సిబ్బంది, అధికారులు కృషి చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ నగరంలో ఎక్కడ కూడా బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా నూటికి నూరుపాళ్లు నిర్మించిన టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలని నగర పంచాయతీ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈనెల 8న స్వచ్ఛ సర్వేక్షణ్ స్కీం ఎంపిక కోసం నాగర్‌కర్నూల్ పట్టణంలో కేంద్ర బృందం పర్యటించనుంది. స్కీంకు ఎంపికయ్యేందుకు నగర పంచాయతీ అధికారులు కృషి చేస్తున్నారు.

- నాగర్‌కర్నూల్‌టౌన్

విధుల పట్ల.. నిర్లక్ష్యం తగదు

- హెచ్‌ఎంను సస్పెండ్ చేసిన కలెక్టర్
- డీఈవో కార్యాలయం తనిఖీ



6



16

నేడు నల్లమలలో డిప్యూటీ సీఎం కడియం పర్యటన

- అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

పెండింగ్ కేసులకు.. ప్రాధాన్యం ఇవ్వాలి

- 2012 కంటే ముందు కేసులకు పరిష్కారం మార్గం చూపాలి
- సమీక్షలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



3

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

What are the merits of road transport?

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground			1500
expenses and	500	To Legacies 50%	
maintenance			2500
		To Life	
To Sports	63500	membership	
material		fee50%	17000
depreciation			
		To Entrance fee	5000
5000X10/100		50%	
		By Sports	
To Surplus		income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
  This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో...

సంబురంగా ముగ్గుల వేడుక

- ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 20 వార్డుల మహిళలు
- ప్రతి వార్డు నుంచి ముగ్గురు ఎంపిక
- 8న మండల స్థాయిలో పోటీలు



నాగర్‌కర్నూల్ మార్కెట్‌యార్డులో ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించిన దృశ్యం

నాగర్‌కర్నూల్‌టౌన్ : ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలు సంబురంగా జరిగాయి. నగరంలో మొత్తం 20 వార్డులకు పోటీలు నిర్వహించగా 120 మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. చుక్కలు, డిజైన్ ముగ్గులతో మార్కెట్ యార్డు ప్రాంగణం కలర్‌ఫుల్‌గా మారింది. ఈ సందర్భంగా నగర చైర్మన్ వంగా మోహన్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా చైతన్యానికి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయంగా ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువతకు రెండు భోజన వసతులతో కూడిన ఉచిత శిక్షణ పాలెంలో నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఏడాది కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ మర్రి జమున ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయి నుంచి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. కాగా కలర్‌ఫుల్ ముగ్గులు వేసిన వారిలో ప్రస్తుతం వార్డుల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో ముగ్గురిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈ నెల 8వ తేదీన మార్కెట్ యార్డులోనే పోటీ ఉంటుందన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, వంగా శరత్‌బాబు, కౌన్సిలర్లు ఎలిమె సత్యం, హబీబ్, ఖాజాఖాన్, పద్మమ్మ, కల్పన, లక్ష్మి, టీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌గౌడ్, పాలమూరి రాము, తిరుమల్‌యాదవ్, పాండుచారి, జాకీర్, ప్రమోద్, ప్రవీణ్, రామస్వామి, రాకేష్, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





పోటీల్లో బహుమతులు గెలుచుకున్న ముగ్గులు



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

రైతులకు అన్యాయం జరగదు

- డీ-73 డిస్ట్రిబ్యూటరీ పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ కశిరెడ్డి

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : భూసేకరణలో భూములు కోల్పోయిన రైతాంగానికి ఏ విధంగా కూడా అన్యాయం జరిగే ప్రశ్న ఉద్భవించదని ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రతి సెంటు భూమికి కూడా పూర్తి స్థాయిలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తామని ఎమ్మెల్సీ రైతులకు హామీ ఇచ్చారు. శనివారం మండలంలో పంజుగుల, ముకురాల, గుండూరు, లింగసానిపల్లి, రఘుపతిపేట గ్రామాలకు సాగునీరందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న డీ–73 కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ కశిరెడ్డి పరిశీలించారు. భూములు కోల్పోతున్న రైతులతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతాంగం ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. భూమి పోయిన ప్రతి సెంటుకు డబ్బులు చెల్లిస్తామని.. రైతులు ఎవరి మాటలు నమ్మి కాలువ పనులను అడ్డుకోవద్దని రైతులకు సూచించారు. మన ప్రాంతానికి సాగునీరు తెచ్చుకున్నాం.. మనందరికీ చాలా సంతోషంగా ఉంది. మన ప్రాంత రైతులకు మేలు జరగాల్సిన నేపథ్యంలో కాలువ పనులకు అడ్డుతగల వద్దని రైతులకు నచ్చచెప్పారు. ఎమ్మెల్సీ వెంట వైస్ ఎంపీపీ గిరి పర్వతాలు, టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎన్. భీమిరెడ్డి, తండ్రి: లేట్ ఎన్. రామిరెడ్డి వయసు సుమారు : 71 సం॥లు, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయి (APCPDCL), నివాసం:జింకలపల్లి గ్రామం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, ఇటిక్యాల మండలం, ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లా, గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుత నివాసం: ప్లాట్ నం. 17A, ఇ.నం. 13-1-103/A, మోతినగర్, మేడ్చల్ జిల్లా, గతంలో రంగారెడ్డి జిల్లా, పిన్‌కోడ్-500018, ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ జిల్లా గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇటిక్యాల మండలం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, జింకలపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 461/B1 నందు తన పూర్వీకులకు చెందిన ఆస్తి అనగా ఎకరాలు 5-39 గుంటల విస్తీర్ణంలో గల భూమికి వాస్తవ యజమాని మరియు స్వాధీనతాదారు అయి ఉన్నారు. సదరు ఆస్తి అతనికి తన తండ్రి లేట్ ఎన్. రామిరెడ్డి ద్వారా సంక్రమించినది. కానీ నా క్లయింట్‌కు తెలియకుండా నా క్లయింట్ల పెద్ద సోదరుడు అయిన లేట్ ఎన్. సంజీవరెడ్డి యొక్క భార్య **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** పేరిట సదరు ఆస్తి తప్పుగా రాయించుకోవడం జరిగింది. ఇటీవల నా క్లయింట్, జరిగిన సదరు తప్పును సరిదిద్దుటకు రెవెన్యూ అధికారులను ఆశ్రయించడం జరిగింది మరియు సదరు విషయం పెండింగ్‌లో ఉంది. కానీ **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** రెవిన్యూ రికార్డుల నందు చెయ్యబడిన తప్పు ఎంట్రీలను అవకాశంగా తీసుకుని అక్రమ కార్యకలాపాలకు అనగా నా క్లయింట్‌కు తెలియకుండా పైన వివరించబడిన నా క్లయింట్లకు చెందిన ఆస్తిని థర్డ్ పార్టీలు పేరిట రిజిస్టర్ చెయ్యబడని విక్రయ/తనఖా ఒప్పందాల్ని ఎగ్జిక్యూట్ చేస్తోందని ఇటీవల నా క్లయింట్‌కు తెలిసింది. కావున **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** అను పై సదరు మహిళ నా క్లయింట్ ఆమోదం లేకుండా మరియు తన అక్రమ లాభాల కొరకు నా క్లయింట్‌ను మోసగించాలనే ఉద్దేశంతో పై సదరు ఆస్తిని అన్యాక్రాంతం చెయ్యాలని ప్రయత్నిస్తోందని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజెయ్యనైనది. కావున పై సదరు ఆస్తికి సంబంధించి **శ్రీమతి ఎన్. నారాయణమ్మ**తో ఎటువంటి లావాదేవీల నందు ప్రవేశించరాదు. నా క్లయింట్, లేట్ ఎన్. రామిరెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసుడు కావున మరియు **శ్రీమతి ఎన్ నారాయణమ్మ** థర్డ్ పార్టీల పేరిట డాక్యుమెంట్ల నిర్వహణ కొరకు సదరు ఆస్తిపై నా క్లయింట్ ఆమోదం లేకుండా ఏ విధమైన హక్కులు/టైటిల్స్/ఆసక్తిని కలిగి లేదు.

ఇ. శ్రీమంత్ రెడ్డి, యం. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు,
ఎట్: ఇ.నం. 13-2-5/1, కబీర్‌నగర్ బస్టాప్, మోతినగర్,
రంగారెడ్డి జిల్లా. సెల్: 9885413270.

క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ జట్టు విజయం

అచ్చంపేటటౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మారకార్థం అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం జీసీసీ క్రికెట్ క్లబ్ హైదరాబాద్– గద్వాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గద్వాల జట్టు బ్యాటింగ్‌లో తడబడి 7 ఓవర్లలోనే 34 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి కష్టాలలో కూరుకుపోయింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఫెర్రి, ఆబేద్‌లు ఎనిమిదవ వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ జట్టును కష్టాలనుంచి గట్టెక్కించారు. ఫెర్రి కేవలం 47 బంతులలో మూడు సిక్స్‌లు, తొమ్మిది ఫోర్‌లతో 68 పరుగులు చేసి ప్రేక్షకులను అలరించారు. ఆబేద్ రెండు ఫోర్‌లతో 19 పరుగులు సాధించి చక్కటి భాగస్వామ్యాన్ని అందజేశారు. గద్వాల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేసింది. జీసీసీ బౌలర్ హర్షి త్ 3 ఓవర్లు బౌలింగ్ చేసి 20 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 130 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన జీసీసీ క్రికెట్ జట్టు 19.2 ఓవర్లలో 8వికెట్‌లు నష్టపోయి విజయం సాధించారు. జీసీసీ బ్యాట్స్‌మెన్ సాగర్ 23 పరుగులు, దుర్గేష్ 22 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డారు.

బ్లాక్ లిస్టులో రైస్‌మిల్లు

వంగూరు : తిప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని తిరుమలగిరి సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్లులో అవకతవకలు జరుగుతున్నాయని మిల్లు యజమానులపై శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్‌వో మోహన్ బాబు తెలిపారు. సంబంధిత మిల్లు యజమానులు ప్రభుత్వానికి విక్రయించే బియ్యం లో పీడీఎస్ బియ్యాన్ని కలిపి విక్రయిస్తున్నట్లు టెక్నికల్ టీం గుర్తించారు. దీంతో ఉన్నతిధాకారుల ఆదేశాల మేరకు ఆ మిల్లును బ్లాక్‌లిస్టులో పెడుతున్నట్లు ఆయన తెలిపారు.

పెండింగ్ కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- నెలవారి క్రైమ్ సమావేశంలో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని పోలీసు అధికారులు

నాగర్‌కర్నూల్‌టౌన్ : పెండింగ్‌లో ఉన్న కేసులలను త్వరగా పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కోరారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి జిల్లా పోలీస్ అధికారులతోపాటు, కోర్డు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ డీజీపీ ఆదేశాల మేరకు కోర్టుకు సంబంధించిన కేసులపై ఆరా తీశారు. 2012 సంవత్సరానికి కంటే ముందున్న కేసులన్నింటినీ త్వరగా పరిష్కరించేందుకు కోర్టు కానిస్టేబుళ్లు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేసి పలు సూచనలను జిల్లా పోలీసులకు ఎస్పీ తెలియజెప్పారు. అలాగే ఎస్ఐలు, సీ.ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు తమ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసుల వివరాలను తెలుసుకున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కోర్టులో పోలీస్ డిపార్ట్ తరుపున పెండింగ్ కేసులను కూడా త్వరగా పరిష్కరించాలన్నారు. ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్‌గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీసు అధికారులతో చర్చించారు. ఆస్థికి సంబంధించిన కేసులో అన్ని విధాలుగా నేరస్తుల ఆచూకీ గురించి ప్రయత్నించి కేసుల త్వరితగతిన శోధించాలన్నారు. కేసుల ప్రాపర్టీ రికవరీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నేరాల నియంత్రణకై పూర్తిస్థాయిలో పోలీసు గస్తీ, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా సీ.సీ. టీ.ఎన్.ఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రతి దరఖాస్తులను, ఎఫ్ఐఆర్‌లను పార్ట్–1, పార్ట్–2 రిమాండ్ సీ.డీ, చార్ట్‌షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్‌లో ప్రతిరోజు నమోదు చేయాలన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా నేరస్తుడు ఏ రాష్ట్రంలో నేరం చేసినా త్వరగా దొరికే అవకాశం ఉంటుందని వివరించారు. సమావేశంలో జిల్లా అడిషినల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు రవికుమార్, ఎల్‌సీ నాయక్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయొద్దు

ప్రైవేట్ వాహన దారులు పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తే ఆ వాహన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ హెచ్చరించారు. నెలవారి సమావేశంలో భాగంగా నాగర్‌కర్నూల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ మద్దిలేటి జిల్లా ఎస్పీని కలిసి సమస్యలను తెలియజెప్పారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు వచ్చేకంటే ముందు 5 నిమిషాలు రోడ్లపైకి వచ్చి ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకుంటున్నారన్నారు. దీని ద్వారా ఆర్టీసీ నష్టపోతుందన్నారు. ఎస్పీ స్పందిస్తూ రోడ్డు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ప్రైవేట్ వాహనదారులకు సూచించారు. ఈ మేరకు పోలీసులు తనిఖీలు చేయాలని కూడా ఆదేశించారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

నాగర్‌కర్నూల్‌టౌన్ : జిల్లా కేంద్రంలోని సత్యసాయి సేవాసమితి, శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఏలిమె ఈశ్వరయ్య, సభ్యులు మధుసూదన్‌శెట్టి, శ్రీను, గిరి, బాలకృష్ణ, ఆనంద్, సాయి భక్తులులతోపాటు జిల్లా దవాఖాన సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

అచ్చంపేట

ntnews.com ntngkl.com

విద్యార్థులకు పుస్తకాల వితరణ

- పేద విద్యార్థులను ఆదుకోవడమే టీం విజన్ లక్ష్యం
- టీంవిజన్ సభ్యులు ప్రసాద్

ఉప్పునుంతల : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను, అనాథ పిల్లలను ఆదుకోవడమే టీం విజన్ లక్ష్యమని టీం విజన్ సభ్యులు ప్రసాద్, మురళీ, శ్రీకాంత్, నరేష్ అన్నారు. శనివారం స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో చదుతున్న 90మంది విద్యార్థులకు రూ.20వేల విలువ చేసే నోటు పుస్తకాలు, పెన్నులు, బెంచీలను పాఠశాలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీం విజన్ సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న 70మంది సభ్యులు టీం విజన్ సభ్యులుగా చేరి పేద విద్యార్థులను, అనాథ పిల్లలకు తమవంతు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలన్న లక్ష్యంతో గత 10 సంవత్సరాల నుంచి నెలకు కొంత మొత్తాన్ని తమ జీతాల నుంచి జమ చేసి విద్యార్థులకు చేయూత నందిస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా అచ్చంపేట నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చదువుకు పేదరికం అడ్డురాకూడదని, తాము కూడా ఎన్నో ఇబ్బందులు పడి ఉద్యోగాలు చేస్తున్నమని, కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. 5వ తరగతి విద్యార్థులకు సరిపడు బెంచీలను అందజేశారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న టీం విజన్ సభ్యులు

అలాగే మండల పరిధిలోని దేవదారి కుంట తండా, స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు తదితర సామగ్రిని అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీవోను కలిసిన జీసీసీ సిబ్బంది

అమ్రాబాద్ రూరల్ : మండలంలోని మన్ననూర్ గిరిజన సహకార సంస్థ మేనేజర్ చంద్రభాను సిబ్బందితో కలిసి ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్యను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జీసీసీ అకౌంటెంట్ జయరాజు, గోదాం క్లర్క్ రాములు, ఐటీడీఏ సీనియర్ అసిస్టెంట్ జాఫర్, జీసీసీ ఉద్యోగులు ఉన్నారు.

టీ మాస్ సమావేశం

అమ్రాబాద్ : మండలంలోని బీకే ఉప్పునుంతలలో శనివారం టీమాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. స్థానిక సమస్యలపై సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికై అన్ని వర్గాల ప్రజలను కలిపేందుకు టీమాస్ ఏర్పాటు చేసినట్లు టీ మాస్ రాష్ట్ర నాయకుడు ధర్మానాయక్ తెలిపారు. టీమాస్ కమిటీలు అన్ని గ్రామాల్లో వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

అచ్చంపేట టౌన్ : స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగం గా అచ్చంపేట పట్టణంలోని నగర పంచాయతీలోని వివిధ కాలనీలలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త సేకరణకు సంబంధించిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకొని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

ధర్మదీక్ష పోస్టర్ల విడుదల

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన ధర్మదీక్షను జయప్రదం చేయాలని టీపీసీపీఎస్ఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ కోరారు. శనివారం ధర్మదీక్షకు సంబంధించిన పోస్టర్లను మండలంలోని ఐనోలు ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తిరిగి ఉద్యోగులను కలిసి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు మోతీలాల్, రమేష్, కుమార్, సాయిరెడ్డి, ఢాకులాల్, వాల్య, పెంట్య పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజంపై.. అవగాహన కలిగి ఉండాలి

అచ్చంపేట టౌన్ : విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని అచ్చంపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి పిలుపునిచ్చారు. మండలంలోని బొమ్మన్‌పల్లిలో కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రిన్సిపాల్, సర్పంచ్ బొడ్యానాయక్ ప్రారంభించారు. విద్యార్థులు సమాజ సేవను అలవర్చుకునేందుకు క్యాంప్ దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

రైస్‌మిల్ యజమానిపై ఫిర్యాదు

ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూరు స్టేజీ వద్ద ఉన్న శ్రీనివాస రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి సరఫరా చేసి మోసానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ.. మిల్లు యజమాని ఆదం శ్రీరాములుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని శనివారం జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్‌బాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి డీఎస్‌వో మాట్లాడుతూ.. వెల్టూరు శ్రీనివాస రైస్ మిల్‌కు ప్రభుత్వం నుంచి పీడీఎస్ రైస్ కోసం ధాన్యాన్ని పంపించడానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, రైస్‌మిల్ యజమాని రైతుల నుంచి వరిధాన్యాన్ని కొనుగోలు చేసి బియ్యం పట్టించి స్టేట్ పూల్ ద్వారా జడ్చర్ల బఫర్ గోదాంకు పంపిస్తున్నట్లు తెలిపారు. అయితే అతను పంపించిన ఎసీకే270 క్వింటాళ్ల బియ్యంలో కొన్ని బస్తాలు పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసినట్లు తేలిందన్నారు. శుక్రవారం స్టేట్ కమిషనరేట్ అధికారుల తనిఖీలో ఈ అక్రమాలు వెలుగుచూశాయని, బఫర్ గోదాంలో టెక్నికల్ అధికారులు ఈ విషయాన్ని నిర్ధారించారని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని జేసీ ఆదేశానుసారం ఫిర్యాదు చే యడం జరిగిందన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బా ల్‌రాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రవి ఉన్నారు.



శ్రీనివాస రైస్ మిల్ యజమానిపై ఫిర్యాదు చేస్తున్న డీఎస్‌వో



సాయినగర్ కాలనీలో పింఛన్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న సిబ్బంది

ఆసరా పింఛన్ల వెరిఫికేషన్

అచ్చంపేట టౌన్ : అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్ల వెరిఫికేషన్‌ను శనివారం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వెరిఫికేషన్‌లో నగర పంచాయతీ సిబ్బంది పది బృందాలుగా విడిపోయి ఇంటింటికీ తిరిగి వెరిఫికేషన్ నిర్వహించారు. పట్టణంలో 1826 ఆసరా పింఛన్లు ఉన్నాయని, చనిపోయిన వారిని తొలగించి వారిస్థానంలో కొత్త వారికి ఇచ్చేందుకు ఈ వెరిఫికేషన్ ఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ వెంకటస్వామి అన్నారు. నగర పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.

కంసానిపల్లి హైస్కూల్‌లో.. మోడల్ గ్రామ పంచాయతీ ఎన్నికలు

ఉప్పునుంతల : గ్రామ పంచాయతీ ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం శనివారం మండల పరిధిలోని కంసానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ సర్పంచు మోడల్ (మాదిరి) ఎన్నిక నిర్వహించారు. సర్పంచ్ ఎన్నిక కోసం 5మంది అభ్యర్థులు పోటీ చేసినట్టు వారిలో సర్పంచుగా అరుణ్‌కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేశారన్నారు. ఎన్నికల అధికారులుగా అభినయ, సాయిలీల, ధనేష్, ఆంజనేయులు వ్యవహరించారు. 6వ తరగతిలో సాంఘిక శాస్త్రంలో మాదిరి ఎన్నిక నిర్వహణ అనే పాఠ్యాంశాన్ని ప్రాక్టికల్‌గా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం మాక్ పోల్ నిర్వహించినట్లు పాఠశాల జీహెచ్ఎం మురళి తెలిపారు.

మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయండి

అమ్రాబాద్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించే పూర్వవిద్యార్థుల మహాసమ్మేళనానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థులు కోరారు.

కలెక్టర్ సమీక్ష ఈనెల 11కు వాయిదా

అమ్రాబాద్ రూరల్ : ఈనెల 9న మండలంలోని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో జరగాల్సిన కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని ఈనెల 11కు వాయిదా వేయడం జరిగిందని ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్య తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి 11న ఉదయం 10గంటలకు హాజరుకావాలన్నారు.

నేడు కల్యాణ మండపానికి భూమిపూజ

అమ్రాబాద్ : పదర మండలం రాయలగండి చెన్నకేశవస్వామి ఆలయ పరిధిలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించే కల్యాణ మండపానికి ఆదివారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భూమిపూజ చేయనున్నట్లు టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎంపీటీసీ మూడావత్ రాంబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

బల్మూరు : మండలంలోని గట్టుతుమ్మెన్, ఇప్పకుంట గ్రామాల్లో నాల్గోరోజు ఎన్ఎస్ఎస్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీవోలు భాస్కర్, రవీందర్, లక్ష్మీచౌహాన్, మల్లేష్, శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అమ్రాబాద్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం యూటీఎఫ్ జిల్లా నాయకుడు దశరథ్ ఆధ్వర్యంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాంజీ, గోపిసింగ్, పాఠశాల పూర్వ విద్యార్థులు చక్రపాణి, రబ్బాని, శంకరయ్య, ఇదాయత్‌అలీ, అంజనేయులు పాల్గొన్నారు.

ఆరెకటికల గర్జనను జయపద్రం చేయండి

బల్మూరు : ఈనెల 8న అచ్చంపేట పటేల్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఆరెకటికల గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు బాలజీ, లక్ష్మన్‌జీ, ఖాజాజీ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని అనంతవరంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహాగర్జన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు.

లింగాలలో..

ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుందామని ఆరెకటికల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలాజీ అన్నారు.శ నివారం స్థానిక హనుమాన్ దేవాలయం ఆవరణలో ఈ నెల 8న అచ్చంపేటలో నిర్వహించే ఆరెకటికల మహాగర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు.

పలకపల్లి పాఠశాలలో వాటరింగ్ డే

అచ్చంపేట రూరల్ : మండలంలోని పలకపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వాటరింగ్ డే నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రాంగణంలోని 500 మొక్కల చుట్టు పాదులు చేసి నీళ్లు పట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీ మాస్ గ్రామ కమిటీల ఎన్నిక

లింగాల : మండలంలోని అంబట్‌పల్లి, రాయవరం గ్రామాల్లో శనివారం టీ మాస్ జిల్లా కన్వీనర్ దేశ్యానాయక్ ఆధ్వర్యంలో టీ మాస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయవరం కమిటీ చైర్మన్‌గా కృష్ణయ్య, కన్వీనర్‌గా సలేశ్వరం, కో కన్వీనర్‌గా గోప్యనాయక్, కమిటీ సభ్యులుగా శేషయ్య, సోమ్లానాయక్, బాల్యానాయక్, బాలునాయక్, ఎల్లమ్మ, లోక్య, సక్కు, చందోజీ అదే విధంగా అంబట్‌పల్లి కమిటీ చైర్మన్‌గా సత్యనారాయణ, కన్వీనర్ భీముడు, కో కన్వీనర్‌గా మన్సూర్, సభ్యులుగా బంగారమ్మ, సాయిలు, సత్యనారాయణ, రామకృష్ణ, జనార్దన్‌రాములు, ఉస్సేన్, వెంకటయ్యను ఎన్నుకున్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

బల్మూరు : క్రీడలతోనే మానసిక ఉల్లాసం కల్గుతుందని మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని గట్టుతుమ్మెన్‌లో లేవన్ అవతార్ యువజన సంఘం ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి క్రికెట్, టెన్నిస్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో యువజన సంఘాల వారు గ్రామీణ యువకులలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని బయటికి తీయడం హర్షించదగ్గ విషయమన్నారు. పోటీల్లో మొత్తం 40 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతిరావు, జంగయ్య, విష్ణుమూర్తి, సుధాకర్‌గౌడ్, మధుగౌడ్ ఉన్నారు.

కొల్లాపూర్

సీఐగా శ్రీరామ్ సైదాబాబు


సైదాబాబు

కొల్లాపూర్ టౌన్ : కొల్లాపూర్ పోలీస్ సర్కిల్ సీఐగా శ్రీరామ్ సైదాబాబు నియమితులయ్యారు. 2007 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన శ్రీరామ్ సైదాబాబు హైదరాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్, జోగుళాంబ గద్వాలలో, హైదరాబాద్ వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్‌లలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ సైదాబాబుకు సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు కొల్లాపూర్ సీఐగా సైదాబాబు నియమితులయ్యారు. గత కొన్ని నెలలుగా కొల్లాపూర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు సీసీఎస్‌కు బదిలీ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఈ నెల 5వ తేదీన జీవో జారీ చేశారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టేందుకు శ్రీరామ్ సైదాబాబు కొల్లాపూర్‌కు శనివారం ఉదయం చేరుకున్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని మాచినేనిపల్లి గ్రామ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం నుంచి డివిజన్ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో ఆసక్తి ఉండి పాల్గొనే క్రీడాకారులు రూ.800లు ఎంట్రీఫీజును గ్రామపంచాయతీ కార్యాలయంలో చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ పోటీల్లో గెలుపొందే విజేతలకు రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు అందజేయడం జరుగుతుందన్నారు.

నేడు మంచాలకట్టలో వైద్య శిబిరం

పెంట్లవెల్లి : మండలంలోని మంచాలకట్ట గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హనుమాన్ యూత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : కొల్లాపూర్ ప్రాంతంలో ఇంజనీరింగ్ చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న అర్హులైన నిరుపేద అభ్యర్థులకు టీఎస్ ట్రాన్స్‌కో, టీఎస్ ఎస్పీడీసీఎల్‌లో అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఉద్యోగాల కొరకు ఈ నెల 7వ తేదీన ప్రముఖ కోచింగ్ సంస్థ అయిన హైదరాబాద్‌లోని ఏసీఈ ఇనిస్ట్యూట్ సుర్యాలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కేవైఎఫ్ అధ్యక్షుడు రామచంద్రయ్యయాదవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభకనబరిచే పేద అభ్యర్థులకు కేవైఫ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇప్పించబడుతుందన్నారు. అభ్యర్థులు 9640128142, 8297149187, 9885075138 నంబర్లలో వివరాలకు సంప్రదించాలని సూచించారు.

జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల జానపద కళాకారుల మరియు వివిధ కళాకారుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు రాంచందర్ తెలిపారు. అధ్యక్షులుగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహ, కోశాధికారిగా శివశంకర్, చంద్రయ్య, బాలస్వామి, యాదగిరి, రామస్వామి, నర్సింహ, లక్ష్మయ్యతో పాటు పది మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహార కార్యక్రమం ద్వారా లక్షల మొక్కలు గ్రామాల్లో నాటారు. నాటిన మొక్కలను రక్షించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో నాటిన మొక్కలకు నీరు పోయడం, గుంతలు తీయడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, హెచ్ఎంలు ఉన్నారు.

యోగాతోనే ఆరోగ్యం

- పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్

కొల్లాపూర్ టౌన్ : ప్రతి మనిషి ప్రతినిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని, యోగా ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని రామాపురం గ్రామంలో పీజీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ శిబిరంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు యోగా చేయడం అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని అన్నారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. వివిధ యోగాసనాలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

కొల్లాపూర్ టౌన్ : పట్టణంలోని శ్రీ రామమందిరం, బండాయిగుట్ట శ్రీ వేంకటేశ్వర ఆలయం, వరిదేల శ్రీ మాధవస్వామి ఆలయాల్లో శనివారం ఉదయం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రామమందిరంలో తెల్లవారుజామున తిరుప్పావయి సేవ, మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కన్పించింది. పూజా కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో చిన్నారులు, విద్యార్థులు తెల్లవారుజామున చలిని లెక్క చేయకుండా ఆలయంలో కూర్చున్నారు. ఆలయాల్లో పూజా కార్యక్రమాలను ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటయ్య గౌడ్, గోవింద్‌గౌడ్, రెడ్డిసత్యం, దిలీప, రమేష్, రాము, వెంకటస్వామిగౌడ్, విజయ్‌కుమార్, బాలపీరు, రామ కృష్ణ, రమేష్‌గౌడ్, వెంకటేష్ యాదవ్, చంద్రశేఖరాచారి, శంకర్‌సింగ్, వేణుగోపాల్‌గౌడ్, ప్రసాద్‌ల బృందం పర్యవేక్షించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.


రామమందిరంలో పూజలో పాల్గొన్న భక్తులు

విద్యుత్ పనులకు భూమిపూజ


విద్యుత్ పనులకు భూమిపూజ చేస్తున్న జేపీ రామారావు

కొల్లాపూర్ టౌన్ : పట్టణంలోని చుక్కాయిపల్లి కాలనీలో విద్యుత్ నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి జేపీ రామారావు శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. చాలాకాలంగా చుక్కాయిపల్లి కాలనీలో లోఓల్టేజీ సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో విద్యుత్ వినియోగం అధికంగా ఉండడంతో ఆ ట్రాన్స్‌ఫార్మర్‌పై భారం పెరిగి లోఓల్టేజీ సమస్య ఉత్పన్నమవుతుందని కాలనీవాసులు, విద్యుత్ శాఖాధికారులు మంత్రి జూపల్లి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు మంత్రి జూపల్లి ఆదేశాలతో చుక్కాయిపల్లి కాలనీలో ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి రెండు 100 కేవీ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పాల్సిన పనులు చేపట్టను న్నట్లు తెలిపారు. తద్వారా చుక్కాయిపల్లి కాలనీవాసులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. శివాలయం సమీపంలోని స్కూల్ వద్ద కూడా ఆ కాలనీలో లోఓల్టేజీ నిర్మాణం త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. తమ కాలనీలో లోఓల్టేజీ నివారణకు చర్యలు తీసుకున్నందుకు గాను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆయన వ్యక్తిగత కార్యదర్శి జేపీ రామారావు, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, అన్వర్, చిన్న కుర్మయ్య, రాము పాల్గొన్నారు.

టీ మాస్ గ్రామ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని మొలచింతపల్లి గ్రామ టీ మాస్ నూతన కమిటీని 16 మందితో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ టీ మాస్ కన్వీనర్‌గా కాశీనాథ్, చైర్మన్‌గా వడ్డె రమణయ్య ఎన్నికయ్యారు. అలాగే ఇదే మండలం నార్లాపూర్ గ్రామ టీ మాస్ నూతనకమిటీ 20మందితో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరిలో కన్వీనర్‌గా గుర్రపు శివుడు, చైర్మన్‌గా శేఖర్ ఎన్నికయ్యారు.

సినిమా టిక్కెట్ల ధరలు పెంచొద్దు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పట్టణంలో సినిమా టిక్కెట్ల ధరలను పెంచాలన్న యోచనను థియేటర్ యజమానులు విరమించుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులు శనివారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ఎగ్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లవెల్లి రాజేందర్‌యాదవ్, నాయకులు రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

పెద్దకొత్తపల్లి : మండల కేంద్ర సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను ఎంఈవో శ్రీనివాసులు తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంపై వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో సీఆర్పీ ఈశ్వర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కోడేరు : తెలంగాణ ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని హైదరాబాద్‌లో గల ఆ సంఘం కార్యాలయంలో ఎన్నుకున్నట్లు సంఘం కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పురేందర్, ఉపాధ్యక్షుడిగా కల్యాణ్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, కోశాధికారిగా నారాయణ, కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా శివకుమార్, గోవర్దన్, శ్రీశైలం, మధవాచారితో పాటు మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

స్వచ్ఛ తెలంగాణ ఏర్పాటే లక్ష్యం

పెంట్లవెల్లి : స్వచ్ఛ తెలంగాణే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, గ్రామాల్లో ప్రతిఒక్కరూ స్వచ్ఛ తెలంగాణ కోసం పాటు పడాలని కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వీపనగండ్ల ఉమ్మడి మండలాల ఎంపీపీ లావణ్యప్రసాద్ అన్నారు. మండలంలోని జటప్రోల్ గ్రామంలో శనివారం సాక్షర భారత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వచ్ఛ తెలంగాణ సాధించేందుకు స్వచ్ఛభారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడుతున్నారని, అలాగే డంపింగ్‌యార్డులు, స్మశాన వాటికల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, గ్రామ సర్పంచ్‌ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సింగోటి, మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్, వీపనగండ్ల మండల కోఆర్డినేటర్ చందన్‌గౌడ్, ఉపసర్పంచ్ నూర్‌పాషా, నాయకులు భీంరెడ్డి, గోపాల్, రాజు, చక్రవర్తి పాల్గొన్నారు.


పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ


కొల్లాపూర్ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్ల డిక్షనరీలను విశ్రాంత డిప్యూటీ డీఈవో పాపల్‌రావు శనివారం పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని హైస్కూల్స్, కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఇంగ్లిష్‌పై పైపుణ్యం పెంపొందించేందుకు గాను ఆంగ్ల నిఘంటువులు, మ్యాగజైన్లను సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూపాల్‌రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అర్జున్‌గౌడ్, సతీష్ ఉన్నారు.

గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం

కొల్లాపూర్ టౌన్ : మండలంలోని రామాపురం గ్రామాభివృద్ధికి ప్రజలంతా సమష్టిగా ముందుకు సాగాలని శనివారం జరిగిన గ్రామసభ తీర్మానించింది. గ్రామసభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి నివాస గృహం వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని, గ్రామాన్ని వంద శాతం స్వచ్ఛ రామాపురంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు తోడ్పాటునందించాలని కోరారు. గ్రామంలో సీసీరోడ్ల అభివృద్ధికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సాకారంతో చర్యలు తీసుకుంటామని, తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో ఉప సర్పంచ్ నర్సింహ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, ఫీల్డ్ అసిస్టెంట్ కుర్మయ్య, టీఆర్ఎస్ నాయకులు కొమ్ము గోపాల్ యాదవ్, రాజు, మద్దిలేటి, మధు, కుర్మయ్య పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు ఘన సన్మానం

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : స్త్రీ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ కొల్లాపూర్ మండల సూపర్‌వైజర్‌గా సుదీర్ఘ కాలం పనిచేసి నాగర్‌కర్నూల్‌కు బదిలీపై వెళ్లిన నాగం సుజాతకు శనివారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శాలువ కప్పి పూలలమాలలతో ప్రాజెక్టు అధికారులు ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు నీరజా మాట్లాడుతూ సూపర్‌వైజర్‌గా తమ విధులను సమర్థవంతంగా పనిచేసి అందరి మన్ననలను చూరగొన్న సుజాత సేవలను మరిచిపోలేనివన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో వెంకటరమణ, ఏసీడీపీవో జ్యోతి, సూపర్‌వైజర్లు జంగమ్మ, రత్నమాల, సరిత పాల్గొన్నారు.


సూపర్‌వైజర్ నాగం సుజాతను సన్మానిస్తున్న దృశ్యం

విధుల పట్ల నిర్లక్ష్యం తగదు

- డీఈవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ శ్రీధర్
- విధులకు డుమ్మా కొడుతున్న తెలకపల్లి జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం సస్పెన్షన్
- ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై అసహనం
- పదిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి
- వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- డీఈవోను ఆదేశించిన కలెక్టర్


కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ టౌన్ : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ హెచ్చరించారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. 10.30 గంటల ప్రాంతంలో డీఈవో కార్యాలయానికి కలెక్టర్ చేరుకున్న సమయంలో చాలా మంది కార్యాలయ సిబ్బంది హాజరుకాలేదు. దీంతో అసహనం వ్యక్తం చేశారు. అప్పటికే కార్యాలయానికి వచ్చిన సిబ్బంది కొందరు రాని వారికి ఫోన్లు చేసి రప్పించడం కనిపించింది. ఈ క్రమంలో గంటన్నరపాటు కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. రెండు నెలల కిందట తెలకపల్లి మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డి, పీఈటీ శ్రీ తారాంనాయక్‌లు ఘర్షణ పడిన కేసుకు సంబంధించిన వివరాలను డీఈవోను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఖర్చులకు సంబంధించి తెలకపల్లి ఇన్‌చార్జి హెచ్ఎం సరైన పద్ధతులు పాటించక అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలను బట్టి తెలిసిందని, వీటిని పరిగణలోని తీసుకొని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతి పాఠశాలలో నిర్వహించిన నాలుగు పరీక్షలలో వారికి వచ్చిన గ్రేడింగ్‌లను బట్టి ఎంతమంది పిల్లలు ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో వివరాలు సేకరించి వారిని వచ్చే పరీక్షల్లో మరింత మెరుగైన గ్రేడ్‌లు సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు తీసుకున్నప్పటికీ మరీ వెనుకబడి ఉన్న వారికి మరింత దృష్టి కేంద్రీకరించి ప్రత్యేక తరగతులు నిర్వహించే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం నాలుగు నియోజకవర్గాలకు నలుగురు ఉపాధ్యాయులను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలల్లో ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు రీడింగ్ మెటీరియల్ అందించడానికి విద్యాశాఖ కమిషనర్‌ను కోరగా వారు అందుకు అనుకూలంగా స్పందించారని వివరించారు. గతేడాదికంటే ఈఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి ఈరెండు నెలలు పాఠశాలల్లో తరచూ తనిఖీలు చేసి ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేసేందుకు పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వచ్చే ఏడాది నుంచి బయో మెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేసేందుకు విద్యాశాఖ కమిషనర్‌తో మాట్లాడడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమలు చేయబోతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు, శిక్షణ గ్రూప్-1 అధికారిణి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన మంత్రి జూపల్లి


ఎంపీపీని పరామర్శిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ టౌన్ : కొల్లాపూర్ మండల ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, అతడి సోదరులు, కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు తల్లి ఎల్లేని చంద్రమ్మ ఇటీవలే మరణించింది. చంద్రమ్మ దశదిన కర్మ ఎన్మన్‌బెట్ల గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్మన్‌బెట్లకు చేరుకున్న మంత్రి స్వర్గీయ చంద్రమ్మ చిత్ర పటం వద్ద ఘన నివాళులర్పించారు. ఎంపీపీ నిరంజన్‌రావును పరామర్శించిన వారిలో జడ్పీటీసీ హన్మంత్నాయక్, మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఎక్బాల్, విండో చైర్మన్ రఘుపతిరావు, కమీషనర రామలింగం, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి జేవీ రామారావు, సర్పంచ్ చిట్టెమ్మ సూర్యానాయక్ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చారకొండ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని జిల్లా ఇన్‌చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్‌లాల్ అన్నారు. శనివారం మండలంలోని మర్రిపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్బిణులకు వేయాల్సిన టీకాలు, చిన్న పిల్లలకు వేయాల్సిన టీకాలను ఎంత మందకి ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. గ్రామ ఆరోగ్య కార్యకర్త అలివేలు, ఆశ కార్యకర్త విద్యారాణి విధులకు ఆలస్యంగా రావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పులుల గణనను పక్కాగా చేపడుదాం

- అటవీ సంరక్షణ అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ వినోద్‌కుమార్
- పులుల గణనపై వాచర్లకు అవగాహన



మాట్లాడుతున్న అటవీ సంరక్షణ అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ వినోద్‌కుమార్

అమ్రాబాద్ రూరల్ : రాష్ట్రంలో పులుల గణనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందుకు ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది గణను పక్కాగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అటవీ సంరక్షణ అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని మన్ననూర్‌లో పులుల గణనపై బేస్ క్యాంపు వాచర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణ అదనపు ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పులుల గణనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని, ఇందుకు సిద్ధంగా ఉండాలన్నారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ రిజర్వు టైగర్ మార్గంలో ఫైర్ నివారణ పెట్రోలింగ్ వాహనం, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అడవిలో కనిపిస్తే ఆరాతీసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అమ్రాబాద్ రిజర్వు టైగర్ అటవీప్రాంతం సేఫ్‌జోన్‌గా ఉన్నట్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా మన పనితనం ఉండాలన్నారు. చెట్లు నరకడం, అడవిలో నిప్పుపెట్టడం వంటివి చేయరాదని అన్నారు. అనంతరం జిల్లా అటవీ క్షేత్రాధికారి జోజి మాట్లాడుతూ అమ్రాబాద్ రిజర్వు అటవీ ప్రాంతంలో 20 బేస్‌క్యాంపులు ఉన్నాయని, అందుకు తగిన సిబ్బంది కూడా ఉన్నారన్నారు. 2014లో పులుల గణన జరిగిందని, తిరిగి దేశవ్యాప్తంగా ఒకేసారి 2018లో గణన జరుగునుందని వెల్లడించారు. త్వరలో జరుగనున్న పులుల గణనకు మరోసారి అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ అటవీక్షేత్రాధికారి ప్రభాకర్, డీఆర్‌వో లక్ష్మీకాంతరావు, అచ్చంపేట, అమ్రాబాద్ డివిజన్ పరిధిలోని 120 మంది బేస్‌క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తి

ntnews.com ntngkl.com

డిప్యూటీ సీఎం కార్యక్రమానికి తరలిరండి

వంగూరు : అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరవుతున్నారని, ఈ కార్యక్రమానికి మండల టీఆర్‌ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు గణేష్‌రావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇతర ముఖ్య నేతలు హాజరయ్యే కార్యక్రమానికి సకాలంలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు



విద్యార్థినులకు భోజనాన్ని వండిస్తున్న సర్పంచ్ శిల్పాదేవిలాల్

చారకొండ : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, విద్యార్థినులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సర్పంచ్ శిల్పాదేవిలాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నూతనంగా ప్రారంభించిన కేజీబీవీ పాఠశాలను సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలు, కేజీబీవీ పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన అందిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మవెంకట్, పాఠశాల ఎస్‌వో నిర్మల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రానికి అంగన్‌వాడీల సమ్మె నోటీస్

కల్వకుర్తి టౌన్ : కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా జనవరి 17న అంగన్‌వాడీల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం పట్టణంలోని సీడీపీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అనసూయమ్మకు అంగన్‌వాడీలు వినతి పత్రాన్ని అందజేశారు. వీరికి సీఐటీయూ నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ తదితర స్కీంలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో పాటు, నిర్వీర్యం చేయడానికి కృషి చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాసమ్మ, రాములమ్మ, లక్ష్మి, లలిత, అనసూయమ్మ, జయమ్మ, అలివేలు, జానకమ్మ, పద్మజ, శోభమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమిని కాపాడాలి

ఊర్కొండ : మండలంలోని ఊర్కొండపేట శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మండల బీజేపీ నాయకులు శనివారం ఆర్‌ఐ కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 సంవత్సరంలో ఆలయ అర్చకులు వెంకటేశ్వరశర్మ దైవభక్తితో దేవుడికి విరాళంగా నాలుగు ఎకరాల భూమిని రాసివ్వగా, అట్టి భూమిని ఇంత వరకు రికార్డులలో ఆలయ పేరుమీద మార్పిడి జరగలేదని అన్నారు. ఆలయ భూములను ఆలయం పేరు మీద మార్చకుండా కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. వెంకటేశ్వరశర్మ సోదరులు ఆలయ ఈవోతో కుమ్మక్కై భూమిని వారిపేర మార్చుకొని అన్యాక్రాంతం చేయాలని చూస్తున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నిరంజన్‌గౌడ్, జలాలుద్దీన్, వెంకటేష్, బుచ్చయ్య, శేఖర్ పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

కల్వకుర్తి రూరల్ : గ్రామీణ ప్రాంత పాడి పశువులకు తెలంగాణ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మండల పశువైద్యులు పవన్‌కుమార్ పాడి రైతులను కోరారు. శనివారం మండలంలోని మార్చాల, కుర్మిద్ద తండాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ మందులను పంపిణీ చేశారు. రెండు గ్రామాల్లో మొత్తం 250పశువులకు గాలికుంటు నివారణ టీకాలను అందించారు. ప్రతి పాడి రైతు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలను, మందులను అందించాలని, వ్యాధి లక్షణాలను, పాటించాల్సిన అంశాలపైన వివరించారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది రవీందర్‌రెడ్డి, లక్ష్మి, ఫణీందర్‌రెడ్డి, మన్నాన్, మధు, పాడి రైతులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే..
ప్రభుత్వ ధ్యేయం

- సాగునీటి రాకతో రైతుల్లో ఆనందం
- టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గురువయ్యగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

చారకొండ : అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతే బంగారు తెలంగాణనే ధ్యేయంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జెల్ల గురువయ్యగౌడ్, సర్పంచ్ శిల్పాదేవిలాల్, సింగిల్‌విండో చైర్మన్ రాములు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గజ్జె యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తూ అసాధ్యమనుకున్న పనులను సైతం సుసాధ్యం చేస్తున్నారని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గానికి సాగునీటిని అందించి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. అచ్చంపేటను మరో సిద్దిపేటగా రూపొందించేందుకు ఎల్లవేళలా పాటుపడుతున్నారని అన్నారు. అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అనవసరపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. గత సీమాంధ్ర ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి కుంటుపడగా, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతాంగానికి 24 గంటల కరెంట్‌ను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతును రాజుగా చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి రూ.14 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మవెంకట్, ఎంపీటీసీ ఇదమయ్య, టీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు యాదగిరి, నాయకులు జంగయ్య, గోపాల్, వెంకటయ్య, కొండల్ తదితరలు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థులచే ప్రార్థన చేయిస్తున్న ఎంఈవో

వెల్దండ : పాఠశాలలో సీ-గ్రేడ్ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి రాంగోపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. త్రీఆర్స్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రీఆర్స్‌తో 50శాతం విద్యార్థుల్లో మార్పు వచ్చినట్లు తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన సీ-గ్రేడ్ విద్యార్థులకు చదవడం, రాయడం, చతుర్వేద ప్రక్రియపై ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, అధ్యాపకులు రాధాకృష్ణ, నర్సింహా, బుచ్చయ్య, రాఘవేందర్, వెంకటేష్, రవీందర్, మంజుల, రేణుక, రమ్యా, చంద్రకళ, రమాదేవి, అనురాధ, రమా, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి



విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి రూరల్ : ప్రతి విద్యార్థి పాఠశాల దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కల్వకుర్తి సివిల్ కోర్టు అదనపు న్యాయమూర్తి భవాని, దాత కొవ్వూరు మోహన్‌రావులు అన్నారు. శనివారం మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాత కొవ్వూరు మోహన్‌రావు దంపతులు వారి మనుమడు శౌర్య పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల హరిజనచేరి పాఠశాలల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ మదన్ మోహన్‌రావు, ఎంపీటీసీ జలాల్, హెచ్‌ఎంలు వివేకానంద, వెంకటయ్య, జంగమ్మ మాజీ ఎంపీపీ మాదవయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎల్లమ్మ, వైస్ చైర్మన్ సైకిలాబ్, గౌసుద్దీన్, సత్యపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

-రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ బాలకోటేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న బాలకోటేశ్వర్‌రావు

వంగూరు : ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ బాల కోటేశ్వర్‌రావ్ అన్నారు. శనివారం మండలంలోని తిరుమలగిరిలో వేరుశనగ విత్తనశుద్ధి కేంద్రంలో వేరుశనగ విత్తనాభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో వేరుశనగ రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలకోటేశ్వర్‌రావు మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ విత్తనాలను తయారు చేయాల్సిన అవసరం వుందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సకాలంలో వర్షాలు కురువక పోవడంతో 70 వేల క్వింటాళ్ల విత్తనాలు మిగిలినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 40 శాతం సబ్సిడీ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎస్‌డీసీ వనపర్తి మేనేజర్ విష్ణువర్దన్‌రెడ్డి, హైదరాబాద్ సీడ్ ప్రొడక్షన్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావ్‌తో పాటు కేశవులు,అల్వాల్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ కార్యదర్శిగా జహంగీర్



జహంగీర్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ : తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఎండీ జహంగీర్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం మండల కేదంద్రంలో నిర్వహించిన సమావేశంలో టీఆర్‌ఎస్‌వీ కల్వకుర్తి అధ్యక్షుడు పడకంటి వెంకటేష్ జహంగీర్‌కు నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఎంపికకు కృషి చేసిన అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్వీ నాయకులు నరేష్, శివ ప్రసాద్, సాయి, విజయ్, నాని తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం ప్రారంభం

చారకొండ : రేషన్ బియ్యం, సరుకుల పంపిణీల్లో అక్రమాలు జరగకుండా అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానాన్ని శనివారం మండల కేంద్రంలోని ఒకటవ రేషన్ దుకాణంలో సింగిల్ విండో చైర్మన్ రాములుగౌడ్, ఎంపీటీసీ ఇదమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంతో అవినీతి, అక్రమాలకు తావుండదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు మేలు జరగుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గురువయ్యగౌడ్, నాయకులు సవారి జంగయ్య, బల్‌రాం, వెంకటయ్య, డీలర్లు రాము, కొండల్, కిరణ్, ఎల్లయ్య, పాండు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : కల్వకుర్తి ఎమ్మార్సీ కేంద్రం ఆవరణలో శనివారం ఆపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, ఊర్కొండ మండల అధ్యక్షురాలు మంజులత, కార్యదర్శి రాగసుధ, సీపీఎస్ ఉద్యోగులు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహారావు, ప్రవీణ్‌కుమార్, తవిటి నాయుడు, చంద్రశేఖర్, శివరామశర్మ, సునిత, చంద్రకాంత్‌రెడ్డి, శివప్రసాద్, నరేందర్, బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత వైపు.. కందనూలు

- 'స్వచ్ఛ సర్వేక్షణ్'కు ఎంపికకు కృషి
- సిద్ధమవుతున్న నాగర్‌కర్నూల్ పట్టణం
- బహిరంగ మలమూత్ర విసర్జనకు చెక్
- కొనసాగుతున్న అవేర్నెస్ కార్యక్రమాలు
- తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ
- తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీకి ప్లాంటేషన్
- రేపు కందనూలులో ఢిల్లీ బృందం పర్యటన



పారిశుద్ధ్య సూక్తులతో నగర పంచాయతీ ప్రహరీలపై పెయింగ్



తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

నాగర్‌కర్నూల్‌టౌన్: బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణంగా నాగర్‌కర్నూల్‌ను తీర్చి దిద్దేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో గతంలో చెత్తను వేసే స్థలాలు, టాయిలెట్ పోసే స్థలాల వద్ద వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఇళ్ల నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తూ కంపోస్టు ఎరువు తయారు చేసేందుకు ప్రత్యేకంగా ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈనెల 8న స్వచ్ఛ సర్వేక్షణ్ స్కీంకు ఎంపిక కోసం నాగర్‌కర్నూల్ నగరాన్ని కేంద్ర బృందం పర్యటించనుంది. దీంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ స్కీంకు ఎంపికయ్యేందు నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ అధికారులు కృషి చేస్తున్నారు. ఈస్కీమ్ ద్వారా ఎంపికైన నగరం అభివృద్ధికోసం కేంద్రం నుంచి మరిన్ని నిధులు అందించే అవకాశాలు ఉన్నారు. ఈసందర్భంగా నగర పంచాయతీని సుందరంగా అలంకరిస్తున్నారు. వాల్ గోడలకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య సూక్తులతో కూడిన పేయింట్స్ వేస్తూ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

నాగర్‌కర్నూల్ పట్టణంలో గతంలో ఎప్పుడూ లేనంతగా టాయిలెట్స్ వినియోగంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. నగర ప్రధాన కూడల్లో రోడ్లకు ఇరువైపు వేస్తున్న చెత్త కుండీల వద్ద శుభ్రం చేసి అక్కడ చెత్త వేయకుండా ముగ్గులు వేస్తూ ప్రజల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వ్యర్థాలు పారవేస్తున్న చోట, బహిరంగ ప్రదేశాల్లో టాయిలెట్స్ పోస్తున్న చోట బోర్డులు ఏర్పాటు చేయడం, నగర పంచాయతీకి చెందిన మహిళా సిబ్బందిచే శుభ్రం చేయించి రంగులతో కూడిన ముగ్గులు వేస్తున్నారు. అదేవిధంగా నగరంలో ఉపాధ్యాయులు, వ్యాపారుల చేత అవేర్నెస్ కార్యక్రమాలను ఏర్పాటు చేసి అవగాహ కల్పిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని, ఇళ్ల నుంచి వెలువడే చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇళ్ల ముందుకు వచ్చే చెత్త బండిలోనే వేయాలని సూచిస్తున్నారు.

వందశాతం ఉపయోగంలోకి..

పట్టణంలో ప్రతి ఇంటి వద్ద నిర్మించుకున్న మరుగుదొడ్లను పట్టణ శివారు ప్రాంత ప్రజలు సక్రమంగా వినియోగించునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లయిన శ్రీపురం చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కడ కూడా బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా చర్యలు తీసుకుంటున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా ప్రత్యేకంగా ముద్రించిన స్టిక్కర్లను ఏర్పాటు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా ఉపాధ్యాయులచే పట్టణంలో అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి నగర పంచాయతీ ఆధ్వర్యంలో వచ్చే బండిలోనే వేయాలని సూచిస్తున్నారు. ఈక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యంగా గృహిణుల్లో అవగాహన పెంచుతున్నారు. ఇందుకు గాను పట్టణంలో అక్కడక్కడ అధునాతన ప్లాస్టిక్ డస్ట్ బిన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు నగర పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. పట్టణం పరిశుభ్రంగా వుంచేందుకు నగర పంచాయతీ సిబ్బందికి ఎలాంటి వసతులు, పరికరాలు కావాల్సిన అందజేస్తున్నారు.



నగర పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం



చెత్త రిక్షాకు ఏర్పాటు చేసిన స్టిక్కర్

తడి, పొడి చెత్తతో కంపోస్టు తయారీకి ఏర్పాట్లు...

నగరంలో ఇళ్ల నుంచి సేకరించే తడి చెత్తను వృథా చేయకుండా కంపోస్టును తయారు చేసేందుకు ఉపయోగించనున్నారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పదిహేరు రోజుల్లో పూర్తవడంతో ఇప్పటి నుంచే నగరంలో సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరుచేయాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు గాను నగరంలో డీఆర్‌సీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. చెత్తను సేకరించే రిక్షాలకు సైతం ప్రత్యేకంగా స్టిక్కర్‌లను ఏర్పాటు చేశారు. నగరం లో ప్లాస్టిక్ వాడకం అధికంగా వుండడంతో వల్ల వాటి వల్లే కలిగే నష్టాలను తెలియజేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం విషయంలోనూ ముఖ్యంగా నగర ప్రజల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రెండో వారంలో ఢిల్లీ బృందం పర్యటన..

జనవరి రెండో వారంలో కందనూలు నగరాన్ని ఢిల్లీ బృందం పర్యటించనుంది. కందనూలు పట్టణ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపిక కావడం వల్ల వచ్చిన బృందానికి పారిశుద్ధ్యంపై మంచి అభిప్రాయం కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దీని ద్వారా నగర పారిశుద్ధ్యానికి మరిన్ని నిధులు వచ్చే అవకాశాలు ఉన్నందున నగరంలో కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పర్యటించే ఢిల్లీ బృందం పారిశుద్ధ్యం విషయంలో సంతృప్తి చెందేలా నగరాన్ని సిద్ధం చేస్తున్నారు.

నగర పంచాయతీ పేరుతో ప్రత్యేక యాప్..

నగరంలో పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు నగర పంచాయతీ పేరుమీద ప్రత్యేక యాప్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎక్కడైనా పారిశుద్ధ్య లోపం కనిపించినా యాప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ సమాచారం కమిషనర్‌తోపాటు సదరు కాలనీ కౌన్సిలర్‌కు, చైర్మన్‌లకు చేరుతుంది. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించి పరిశుభ్రం చేస్తారు. సమస్య పరిష్కారం తర్వాత కూడా తెలియజేసిన సమస్యలు పరిష్కరించినట్లుగా ఆ స్థలాన్ని ఫొటోతో సహా ఫిర్యాదుదారుడికి చేరుతుంది. ఈ యాప్ ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగకరంగా ఉండడమే కాకుండా నగరంలో పారిశుద్ధ్యంలో ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయి.

కంపోస్టు ఎరువు తయారీకి ప్లాంటేషన్..

పట్టణంలోని ఇళ్లు, వ్యాపార దుకాణాలు, ఇతర దుకాణాల నుంచి వెలువడే తడి, పొడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువు తయారీకి ప్రత్యేకంగా చెరువు శిఖం భూమిలో ప్రత్యేకంగా ప్లాంటేషన్‌ను తయారు చేసింది. ఈ మేరకు నగర కౌన్సిలర్లకు, మద్యం దుకాణాదారులకు, వ్యాపారస్తులకు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దనే విషయంపై అవగాహన కల్పించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ద్వారా వెలువడే కంపోస్టు ఎరువును ఇతరులకు విక్రయించి వచ్చే ఆదాయంతో ప్లాంటేషన్ కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

అందరూ సహకరించాలి



నాగర్‌కర్నూల్ పట్టణాన్ని స్వచ్ఛ నగరంగా పేరు వచ్చేలా అందరం కృషి చేద్దాం. నగరాన్ని స్వచ్ఛతవైపు నడిపించే విషయంలో ప్రజలు ముందుకు రావాలి. బహిరంగ మల మూత్ర విసర్జనకు చెక్ పెట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి. నగర పంచాయతీకి చెందిన ప్రతి సిబ్బందికి పారిశుద్ధ్యంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నాం. పందులు సైతం జన సంచారం లేకుండా పెంపకం దారుల్లో అవగాహన కల్పించాం. నగర పంచాయతీ కందనూలు నగరం స్వచ్ఛ సర్వేక్షన్‌కు ఎంపికైనందునా అందరు స్వచ్ఛతకు పూర్తి సహాయ సహకారాలు అందించాలి.

– జయంత్‌కుమార్‌రెడ్డి, నగర కమిషనర్

మనసున్న మారాజు.. మోహన్‌రావు

వారికి కుటుంబ సభ్యులుగా సహకరిస్తున్నాం..



గ్రామానికి, పాఠశాల అభివృద్ధికి పాటు పడుతున్న మోహన్‌రావుకు కుటుంబ సభ్యులుగా అందరం తోడ్పాటు అందిస్తున్నాం. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎప్పుడు మేం అండగా ఉంటాం. మానవసేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని కచ్చితంగా నమ్ముతాను. చాల కష్టాల నుంచి ఈ స్థాయికి వచ్చాం. ప్రతి ఒక్కరు చదువుకోవాలి..పేదరికం ఎవ్వరి చదువుకు అడ్డం కాకుడదు. పాఠశాల అభివృద్ధికి మాకు ఉన్నంతలో సహాయం చేయడం ఆనందంగా ఉంది.

– కోవురు విజయలక్ష్మి (మోహన్‌రావు భార్య)

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ: కల్వకుర్తి మండ[illegible]ం మార్చాల గ్రామానికి చెందిన కోవూరు బాలకి[illegible]న్‌రావు, సుదర్శనమ్మ దంపతులకు ఇద్దరు సంతానం. సుమతమ్మ కూతురు, మోహన్‌రావు కొడు[illegible]. బాలకిషన్‌రావు గ్రామ పట్వారి. కొంత కుష్కి పొలం ఉండేది. పెద్దగా ఆదాయం ఉండేది కాదు. పేదరికం కారణంగా మోహన్‌రావు చిన్నతనం నుంచే అమ్మమ్మ ఊరు కామేపల్లి(డిండి మండలం) ఉంటూ చదువు సాగించాడు. 5వ తరగతి వరకు అక్కడే చదివి 6వ తరగతికి వెల్దండకు వచ్చాడు. అక్కడ పెద్దమ్మ ఇంట్లో ఉంటూ..10వ తరగతి వరకు చదువుకున్నాడు. పీయూసీ పాలెం ప్రభుత్వ వసతి గృహంలో ఉండి, డిగ్రీ మొదటి సంవత్సరం హైదరాబాద్‌లో రెండు, మూడు సంవత్సరాలు పాలమూరులో చదువుకున్నాడు.

చిన్నాన్న చనిపోయినప్పుడు ఊరికి వచ్చి..

రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత.. తన చిన్నాన్న చనిపోయినప్పుడు మోహన్‌రావు మార్చాల గ్రామానికి వచ్చారు. అంతకు ముందు కూడా చాలా సార్లు గ్రామానికి వచ్చిన గ్రామ పాఠశాలకు వెళ్లలేదు. చిన్నాన్న సంతాప సభ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత ఓ రోజు మోహన్‌రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. పాఠశాల చూస్తూ ఎంతో తన్మయం పొందారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలకు తన వంతుగా ఏదైన సహాయం చేయాలనుకున్నాను.. ఏం చేయమంటారని అడిగారు. అప్పటికప్పుడు ఉపాధ్యాయులు ఏమి తేల్చుకోలేక పోయారు. వారం రోజుల తర్వాత ఉపాధ్యాయులు ఒక కోరిక కోరారు. తరచుగా కరెంటు పోవడం వల్ల విద్యార్థులకు ప్రయోగ శాలలో ఇబ్బందులు కలుగుతున్నాయి, చార్జింగ్ లైట్లు ఇప్పించాలని కోరారు. చార్జింగ్ లైట్లు ఏ విధంగా సరిపోతాయని భావించిన మోహన్‌రావు రూ.2 లక్షలు ఖర్చు చేసి సోలార్ ప్లాంటను ఏర్పాటు చేశారు.

5 సంవత్సరాల్లో రూ.20 లక్షలు..

2012 నుంచి ఇప్పటి వరకు పాఠశాలకు దాదాపు రూ.15లక్షలు, గ్రామానికి రూ.5 లక్షలను మోహన్‌రావు ఖర్చు చేశారు. పాఠశాలలో రూ.2 లక్షలతో సోలార్‌ప్లాంట్, రూ.8 లక్షలతో ఆడిటోరియం. గ్రంథాలయం, స్పోర్ట్స్ కిట్‌లు, విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు, భోజనానికి ప్లేట్లు ఇలా ఎన్నో వసతులను సమకూర్చుతూనే ఉన్నారు. తన మనమడు శౌర్య పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం పాఠశాలలో చదువుకుంటున్న 465 మంది విద్యార్థులకు రూ.1 లక్షతో పుస్తకాల బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి మినీ ట్యాంకు కావాలని విద్యార్థులు కోరడంతో.. తప్పకుండా కట్టిస్తానని హామీ ఇచ్చారు. పనులు కూడా ప్రారంభింపజేశారు. కేవలం పాఠశాలకే కాదు.. గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.5 లక్షలు ఖర్చు చేశారు. మూడు మినీ ట్యాంకులను నిర్మించాడు. మార్చాల గ్రామ ఎడ్యుకేషనల్ సొసైటీ కోసం తన వంతుగా రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఇదే గాకుండా ఇదే పాఠశాలలో 10 వరకు చదువులో అత్యున్నత ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సింధూ..ఇంటర్ విద్య కోసం దాదాపు రూ.1లక్ష వరకు విరాళంగా అందించారు. ట్రిబుల్ ఐటీలో చదువుకుంటున్న గ్రామ పేద విద్యార్థిని అనితను చదువు పరంగా దత్తత తీసుకుని సహాయం అందిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే..పదవతరగతి విద్యార్థులకు ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక తరగతులు ఈ నెల 17 నుంచి ప్రారంభం అవుతున్న తరుణంలో వారికి ఇబ్బందులు కలుగకుండా ఉదయం వేళల్లో 87 మంది విద్యార్థులకు ప్రతినిత్యం రెండు నెలల పాటు టిఫిన్ ఏర్పాటు కూడా చేశారు. ఉన్నత పాఠశాలతో పాటు, ప్రాథమిక పాఠశాలకు కూడా బెంచీలు సమకుర్చారు. గ్రామ గ్రంథాలయానికి పుస్తకాలు, నిర్వహణకు వలంటీర్‌ను కూడా నియమించారు.



తన కష్టాలు ఎవరూ పడొద్దని..

బీఈడీలో చేరిన మోహన్‌రావు విజయలక్ష్మిని పెళ్లి చేసుకున్నాడు. వివాహం జరిగిన సంవత్సరానికే ఎల్ఐసీలో ఉద్యోగం వచ్చింది. ముగ్గురు కూతుళ్లు, కొడుకును సంతానంగా పొందిన మోహన్‌రావు తాను పడ్డ కష్టాల గురించి ఎన్నడు మరిచిపోలేదు. అందుకే కొడుకు కూతుళ్లను బాగా చదివించారు. తాను సంపాదించిన ప్రతి పైసాను వారి చదువులకు ఉపయోగించారు. వారిని ప్రయోజకులను చేసి పెళ్లిళ్లు చేశారు. ఇద్దరు కూతుళ్లు న్యూజిలాండ్‌లో మరొక కూతురు బెంగుళూరులో స్థిరపడగా..కొడుకు, కోడలు అమెరికాలో స్థిరపడ్డారు. అందరు జీవితంలో స్థిరపడ్డా.. ఏదో వెలితి మోహన్‌రావును వెంటాడేది. తాను చదువుకునే కాలంలో పడ్డ కష్టాలు పదే పదే గుర్తుకు వచ్చేవి. పుస్తకాలు, కాపీలు.. చదువకునే వెసులుబాటు లేక పడ్డ ఇబ్బందులు పదే పదే గుర్తుకు వచ్చేవి. ఏదో ఒకటి చేయాలి, పదిమందికి ఉపయోగ పడే చేసి, తన వల్ల సహాయం పొందుతున్న వారి కళ్లల్లో సంతోషం చూసి తాను ఆనందం పొందాలని పదే పదే భావించేవారు. చివరకు 2011లో ఒక సంవత్సరం ముందుగానే ఉద్యోగం నుంచి పదవీ విరమణ తీసుకున్నారు.

సండే స్పెషల్

SUNDAY SPECIAL



మోహన్‌రావు కట్టించిన ఆడిటోరియం



పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్‌ప్లాంట్



పుస్తకాల కొరకు ఏర్పాటు చేసిన బీరువాలు

ఊరికి ఒక్కరుంటే చాలు



మోహన్‌రావు వంటి వారు ఊరికి ఒక్క రుంటే చాలు. ఊరుతో పాటు పాఠశాల కూడా అభివృద్ధి పథంలోకి వస్తుంది. పదో తరగతి విద్యార్థులకు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తాం. నాలుగు సంవత్సరాల నుంచి దాతల సమకారంలో విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం కాస్త ఇబ్బంది అయ్యేటట్లు ఉందని మోహన్‌రావు దృష్టికి తీసికెళ్లగానే..ఏర్పాటు చేద్దామని చెప్పడగంతో ఆయనకు విద్యార్థుల పట్ల ఉంత ప్రేమ ఉందో అర్థమవుతుంది.

– వివేకానంద, హెచ్‌ఎం

విద్యార్థులతో సంతోషంగా..



పాఠశాలకు వచ్చినప్పుడల్లా మోహన్‌రావు సార్ మాతో సంతోషంగా మాట్లాడుతారు. బాగా చదువుకుంటున్నారా.. పాఠశాలలో ఏవైన ఇబ్బందులు ఉన్నాయా అని అడుగుతారు. ఆయన దృష్టికి ఏ సమస్య తీసుకువచ్చినా తీరుస్తారు. వెనుకబడ్డ విద్యార్థుల కోసం పాఠశాల అనంతరం ప్రైవేటు టీచర్‌ను కూడా ఏర్పాటు చేశారు.

– జావేద్, 10వ తరగతి విద్యార్థి

బాగా చదువుకోవాలి అంటారు..



మోహన్‌రావు సార్ ఎప్పుడు పాఠశాలకు వచ్చినా బాగా చదువుకుంటున్నారా అని ప్రశ్నిస్తారు. మా అందరితో మాట్లాడతారు. మా పాఠశాలలో ఆడిటోరియం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి వారం ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నాం. ఆటల కొరకు కూడా చక్కని మైదానాన్ని ఏర్పాటు చేశారు.

– మైత్రి, 10వ తరగతి విద్యార్థిని

ప్రజల సౌలభ్యం కోసమే.. ఏసీ బస్సు

- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఏసీ బస్సు
- వనపర్తి నుంచి వయా కొత్తకోట మీదుగా హైదరాబాద్‌కు..
- త్వరలో తీర్థయాత్రలకు మరో బస్సు మంజూరు
- బస్సును ప్రారంభించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



ఏసీ బస్సు నడుపుతున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి విద్యావిభాగం: వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దూర ప్రయాణం చేయడానికి సౌలభ్యం కోసమే నూతన ఏసీ బస్సును మంజూరు చేయించినట్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి డిపోలో నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా మంజూరైన ఏసీ బస్సును ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వన పర్తి డిపోకు ప్రజలు సౌకర్యవంతంగా రాష్ట్ర రాజధానికి, ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు సూ పర్ లగ్జరీ బస్సులు మంజురయ్యాయని అన్నా రు. ఆనాడే వనపర్తి జిల్లాకు ప్రత్యేకమైన ఏసీ బ స్సు కావాలని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి లేఖ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా పెబ్బేర్ మండల కేంద్రంలో ఎంఈఐ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మరో నూతన ఏసీ బస్సును కూడా త్వరలో మంజురు చేయించి తెలంగాణ తీర్థయాత్రలైన భద్రాద్రి, వేములవాడ, తిరుపతి, యాదగిరి తదితర ప్రాంతాలకు త్వరలో మంజూరు చేయించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణించే వీలుందని, ప్రస్తుతం వనపర్తి నుంచి హైదరాబాద్‌కు వయా కొత్తకోట మీదుగా వెళ్తుందని, ఒక్కొక్కరికి రూ.250 చొప్పున ఆర్టీసీ అధికారులు చార్జీ నిర్ణయించినట్లు చెప్పారు.

మంత్రికి కృతజ్ఞతలు..

వనపర్తి డిపోకు నూతన ఏసీ బస్సు మంజురు చేసిన రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సిం గిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరో బస్సును కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పూజ అనంతరం ప్రత్యేకంగా ఆయనే బస్సును నడిపి కార్యకర్తలు, కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు.

ఎస్.ఆర్.శంకరన్‌కు నివాళులు..

అనంతరం నిరంజన్‌రెడ్డి గ్రీన్ పార్కు కు చేరుకుని పార్కులో ఉన్న ఎస్.ఆర్.శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.శంకరన్ సేవలను ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా నంది హిల్స్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కాలనీవాసి శ్రీనివాసులు ఇం టికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యానికి అవసరమైతే ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులతో చర్చ..

బస్టాండ్ ఆవరణంలో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో నిరంజన్‌రెడ్డి ఇష్టాగోష్ఠిగా చర్చ చేశారు. విద్యార్థులు సెల్ఫీ లు, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విటర్ తదితర అంశాలపై చర్చించి వాటివల్ల కలిగే నష్టాలను, లాభాలను చర్చించారు. అదేవిధంగా ప్రతిరోజు వార్త పత్రికలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అందులో వ్యాస సంపుటి, వాణిజ్య, స్పోర్ట్స్ తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి పేపర్ పఠనం చేసి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ య్య, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, గట్టుయాదవ్, ఆ వుల రమేష్, ఇందిరమ్మ, మార్కెట్ డైరెక్టర్లు నరసింహా, తిరుపతయ్య, రాములుయాదవ్, యోగానందరెడ్డి, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత వైపు.. కందనూలు

- 'స్వచ్ఛ సర్వేక్షణ్'కు ఎంపికకు కృషి
- సిద్ధమవుతున్న నాగర్‌కర్నూల్ పట్టణం
- బహిరంగ మలమూత్ర విసర్జనకు చెక్
- కొనసాగుతున్న అవేర్నెస్ కార్యక్రమాలు
- తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ
- తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీకి ప్లాంటేషన్
- రేపు కందనూలులో ఢిల్లీ బృందం పర్యటన

నాగర్‌కర్నూల్‌టౌన్: బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణంగా నాగర్‌కర్నూల్‌ను తీర్చిదిద్దేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో గతంలో చెత్తను వేసే స్థలాలు, టాయిలెట్ పోసే స్థలాల వద్ద విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇళ్ల నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తూ కంపోస్టు ఎరువు తయారు చేసేందుకు ప్రత్యేకంగా ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈనెల 8న స్వచ్ఛ సర్వేక్షణ్ స్కీంకు ఎంపిక కోసం నాగర్‌కర్నూల్ నగరాన్ని కేంద్ర బృందం పర్యటించనుంది. దీంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ స్కీంకు ఎంపికయ్యేందు నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ అధికారులు కృషి చేస్తున్నారు. ఈస్కీమ్ ద్వారా ఎంపికైన నగరం అభివృద్ధికోసం కేంద్రం నుంచి మరిన్ని నిధులు అందించే అవకాశాలు ఉన్నారు. ఈసందర్భంగా నగర పంచాయతీని సుందరంగా అలంకరిస్తున్నారు. వాల్ గోడలకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య సూక్తులతో కూడిన పేయింట్స్ వేస్తూ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

నాగర్‌కర్నూల్ పట్టణంలో గతంలో ఎప్పుడూ లేనంతగా టాయిలెట్స్ వినియోగంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. నగర ప్రధాన కూడల్లో రోడ్లకు ఇరువైపు వేస్తున్న చెత్త కుండీల వద్ద శుభ్రం చేసి అక్కడ చెత్త వేయకుండా ముగ్గులు వేస్తూ ప్రజల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వ్యర్థాలు పారవేస్తున్న చోట, బహిరంగ ప్రదేశాల్లో టాయిలెట్స్ పోస్తున్న చోట బోర్డులు ఏర్పాటు చేయడం, నగర పంచాయతీకి చెందిన మహిళా సిబ్బందిచే శుభ్రం చేయించి రంగులతో కూడిన ముగ్గులు వేస్తున్నారు. అదేవిధంగా నగరంలో ఉపాధ్యాయులు, వ్యాపారుల చేత అవేర్నెస్ కార్యక్రమాలను ఏర్పాటు చేసి అవగాహ కల్పిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని, ఇళ్ల నుంచి వెలువడే చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఇళ్ల ముందుకు వచ్చే చెత్త బండిలోనే వేయాలని సూచిస్తున్నారు.

వందశాతం ఉపయోగంలోకి..

పట్టణంలో ప్రతి ఇంటి వద్ద నిర్మించుకున్న మరుగుదొడ్లను పట్టణ శివారు ప్రాంత ప్రజలు సక్రమంగా వినియోగించునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లయిన శ్రీపురం చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కడ కూడా బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా చర్యలు తీసుకుంటున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా ప్రత్యేకంగా ముద్రించిన స్టిక్కర్లను ఏర్పాటు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా ఉపాధ్యాయులచే పట్టణంలో అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి నగర పంచాయతీ ఆధ్వర్యంలో వచ్చే బండిలోనే వేయాలని సూచిస్తున్నారు. ఈక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి ముఖ్యంగా గృహిణుల్లో అవగాహన పెంచుతున్నారు. ఇందుకు గాను పట్టణంలో అక్కడక్కడ అధునాతన ప్లాస్టిక్ డస్ట్ బిన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు నగర పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. పట్టణం పరిశుభ్రంగా వుంచేందుకు నగర పంచాయతీ సిబ్బందికి ఎలాంటి వసతులు, పరికరాలు కావాల్సిన అందజేస్తున్నారు.

తడి, పొడి చెత్తతో కంపోస్టు తయారీకి ఏర్పాట్లు...

నగరంలో ఇళ్ల నుంచి సేకరించే తడి చెత్తను వృథా చేయకుండా కంపోస్టును తయారు చేసేందుకు ఉపయోగించనున్నారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పదిహేరు రోజుల్లో పూర్తవడంతో ఇప్పటి నుంచే నగరంలో సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరుచేయాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు గాను నగరంలో డీఆర్‌సీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. చెత్తను సేకరించే రిక్షాలకు సైతం ప్రత్యేకంగా స్టిక్కర్‌లను ఏర్పాటు చేశారు. నగరం లో ప్లాస్టిక్ వాడకం అధికంగా వుండడంతో వల్ల వాటి వల్లే కలిగే నష్టాలను తెలియజేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం విషయంలోనూ ముఖ్యంగా నగర ప్రజల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రెండో వారంలో ఢిల్లీ బృందం పర్యటన..

జనవరి రెండో వారంలో కందనూలు నగరాన్ని ఢిల్లీ బృందం పర్యటించనుంది. కందనూలు పట్టణ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపిక కావడం వల్ల వచ్చిన బృందానికి పారిశుద్ధ్యంపై మంచి అభిప్రాయం కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దీని ద్వారా నగర పారిశుద్ధ్యానికి మరిన్ని నిధులు వచ్చే అవకాశాలు ఉన్నందున నగరంలో కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పర్యటించే ఢిల్లీ బృందం పారిశుద్ధ్యం విషయంలో సంతృప్తి చెందేలా నగరాన్ని సిద్ధం చేస్తున్నారు.

నగర పంచాయతీ పేరుతో ప్రత్యేక యాప్..

నగరంలో పారిశుద్ధ్యంపై ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు నగర పంచాయతీ పేరుమీద ప్రత్యేక యాప్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎక్కడైనా పారిశుద్ధ్య లోపం కనిపించినా యాప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ సమాచారం కమిషనర్‌తోపాటు సదరు కాలనీ కౌన్సిలర్‌కు, చైర్మన్‌లకు చేరుతుంది. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించి పరిశుభ్రం చేస్తారు. సమస్య పరిష్కారం తర్వాత కూడా తెలియజేసిన సమస్యలు పరిష్కరించినట్లుగా ఆ స్థలాన్ని ఫొటోతో సహా ఫిర్యాదుదారుడికి చేరుతుంది. ఈ యాప్ ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగకరంగా ఉండడమే కాకుండా నగరంలో పారిశుద్ధ్యంలో ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయి.

కంపోస్టు ఎరువు తయారీకి ప్లాంటేషన్..

పట్టణంలోని ఇళ్లు, వ్యాపార దుకాణాలు, ఇతర దుకాణాల నుంచి వెలువడే తడి, పొడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువు తయారీకి ప్రత్యేకంగా చెరువు శిఖం భూమిలో ప్రత్యేకంగా ప్లాంటేషన్‌ను తయారు చేసింది. ఈ మేరకు నగర కౌన్సిలర్లకు, మద్యం దుకాణాదారులకు, వ్యాపారస్తులకు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దనే విషయంపై అవగాహన కల్పించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ద్వారా వెలువడే కంపోస్టు ఎరువును ఇతరులకు విక్రయించి వచ్చే ఆదాయంతో ప్లాంటేషన్ కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు.


పారిశుద్ధ్య సూక్తులతో నగర పంచాయతీ ప్రహరీలపై పెయింగ్



తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్లు


నగర పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం



చెత్త రిక్షాకు ఏర్పాటు చేసిన స్టిక్కర్

అందరూ సహకరించాలి



నాగర్‌కర్నూల్ పట్టణాన్ని స్వచ్ఛ నగరంగా పేరు వచ్చేలా అందరం కృషి చేద్దాం. నగరాన్ని స్వచ్ఛతవైపు నడిపించే విషయంలో ప్రజలు ముందుకు రావాలి. బహిరంగ మల మూత్ర విసర్జనకు చెక్ పెట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి. నగర పంచాయతీకి చెందిన ప్రతి సిబ్బందికి పారిశుద్ధ్యంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నాం. పందులు సైతం జన సంచారం లేకుండా పెంపకందారుల్లో అవగాహన కల్పించాం. నగర పంచాయతీ కందనూలు నగరం స్వచ్ఛ సర్వేక్షన్‌కు ఎంపికైనందునా అందరు స్వచ్ఛతకు పూర్తి సహాయ సహకారాలు అందించాలి.

– జయంత్‌కుమార్‌రెడ్డి, నగర కమిషనర్

ప్రజల సౌలభ్యం కోసమే.. ఏసీ బస్సు

- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఏసీ బస్సు
- వనపర్తి నుంచి వయా కొత్తకోట మీదుగా హైదరాబాద్‌కు..
- త్వరలో తీర్థయాత్రలకు మరో బస్సు మంజూరు
- బస్సును ప్రారంభించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి


ఏసీ బస్సు నడుపుతున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి విద్యావిభాగం: వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దూర ప్రయాణం చేయడానికి సౌలభ్యం కోసమే నూతన ఏసీ బస్సును మంజూరు చేయించినట్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి డిపోలో నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా మంజూరైన ఏసీ బస్సును ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వన పర్తి డిపోకు ప్రజలు సౌకర్యవంతంగా రాష్ట్ర రాజధానికి, ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు సూ పర్ లగ్జరీ బస్సులు మంజురయ్యాయని అన్నా రు. ఆనాడే వనపర్తి జిల్లాకు ప్రత్యేకమైన ఏసీ బ స్సు కావాలని రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి లేఖ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా పెబ్బేర్ మండల కేంద్రంలో ఎంఈఐ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మరో నూతన ఏసీ బస్సును కూడా త్వరలో మంజురు చేయించి తెలంగాణ తీర్థయాత్రలైన భద్రాద్రి, వేములవాడ, తిరుపతి, యాదగిరి తదితర ప్రాంతాలకు త్వరలో మంజూరు చేయించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణించే వీలుందని, ప్రస్తుతం వనపర్తి నుంచి హైదరాబాద్‌కు వయా కొత్తకోట మీదుగా వెళ్తుందని, ఒక్కొక్కరికి రూ.250 చొప్పున ఆర్టీసీ అధికారులు చార్జీ నిర్ణయించినట్లు చెప్పారు.

మంత్రికి కృతజ్ఞతలు..

వనపర్తి డిపోకు నూతన ఏసీ బస్సు మంజురు చేసిన రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సిం గిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరో బస్సును కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పూజ అనంతరం ప్రత్యేకంగా ఆయనే బస్సును నడిపి కార్యకర్తలు, కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు.

ఎస్.ఆర్.శంకరన్‌కు నివాళులు..

అనంతరం నిరంజన్‌రెడ్డి గ్రీన్ పార్కు కు చేరుకుని పార్కులో ఉన్న ఎస్.ఆర్.శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.శంకరన్ సేవలను ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా నంది హిల్స్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కాలనీవాసి శ్రీనివాసులు ఇం టికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యానికి అవసరమైతే ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులతో చర్చ..

బస్టాండ్ ఆవరణంలో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో నిరంజన్‌రెడ్డి ఇష్టాగోష్ఠిగా చర్చ చేశారు. విద్యార్థులు సెల్ఫీ లు, వాట్సప్, ఫేస్‌బుక్, ట్విటర్ తదితర అంశాలపై చర్చించి వాటివల్ల కలిగే నష్టాలను, లాభాలను చర్చించారు. అదేవిధంగా ప్రతిరోజు వార్త పత్రికలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అందులో వ్యాస సంపుటి, వాణిజ్య, స్పోర్ట్స్ తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి పేపర్ పఠనం చేసి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ య్య, కౌన్సిలర్లు వాకిటి శ్రీధర్, గట్టుయాదవ్, ఆ వుల రమేష్, ఇందిరమ్మ, మార్కెట్ డైరెక్టర్లు నరసింహా, తిరుపతయ్య, రాములుయాదవ్, యోగానందరెడ్డి, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మనసున్న మారాజు.. మోహన్‌రావు

సండే స్పెషల్
SUNDAY SPECIAL

వారికి కుటుంబ సభ్యులుగా సహకరిస్తున్నాం..



గ్రామానికి, పాఠశాల అభివృద్ధికి పాటు పడుతున్న మోహన్‌రావుకు కుటుంబ సభ్యులుగా అందరం తోడ్పాటు అందిస్తున్నాం. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎప్పుడు మేం అండగా ఉంటాం. మానవసేవే మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని కచ్చితంగా నమ్ముతాను. చాల కష్టాల నుంచి ఈ స్థాయికి వచ్చాం. ప్రతి ఒక్కరు చదువుకోవాలి..పేదరికం ఎవ్వరి చదువుకు అడ్డం కాకుడదు. పాఠశాల అభివృద్ధికి మాకు ఉన్నంతలో సహాయం చేయడం ఆనందంగా ఉంది.

– కోవురు విజయలక్ష్మి (మోహన్‌రావు భార్య)

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కోవూరు బాలకిషన్‌రావు, సుదర్శనమ్మ దంపతులకు ఇద్దరు సంతానం. సుమతమ్మ కూతురు, మోహన్‌రావు కొడుకు. బాలకిషన్‌రావు గ్రామ పట్వారీ. కొంత కుష్కి పొలం ఉండేది. పెద్దగా ఆదాయం ఉండేది కాదు. పేదరికం కారణంగా మోహన్‌రావు చిన్నతనం నుంచే అమ్మమ్మ ఊరు కామేపల్లి(డిండి మం డలం) ఉంటూ చదువు సాగించాడు. 5వ తరగతి వరకు అక్కడే చదివి 6వ తరగతికి వెల్దండకు వచ్చాడు. అక్కడ పెద్దమ్మ ఇంట్లో ఉంటూ..10వ తరగతి వరకు చదువుకున్నాడు. పీయూసీ పాలెం ప్రభుత్వ వసతి గృహంలో ఉండి, డిగ్రీ మొదటి సంవత్సరం హైదరాబాద్‌లో రెండు, మూడు సంవత్సరాలు పాలమూరులో చదువుకున్నాడు.

చిన్నాన్న చనిపోయినప్పుడు ఊరికి వచ్చి..

రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత.. తన చిన్నాన్న చనిపోయినప్పుడు మోహన్‌రావు మార్చాల గ్రామానికి వచ్చారు. అంతకు ముందు కూడా చాలా సార్లు గ్రామానికి వచ్చిన గ్రామ పాఠశాలకు వెళ్లలేదు. చిన్నాన్న సంతాప సభ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత ఓ రోజు మోహన్‌రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. పాఠశాల చూస్తూ ఎంతో తన్మయం పొందారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలకు తన వంతుగా ఏదైన సహాయం చేయాలనుకున్నాను.. ఏం చేయమంటారని అడిగారు. అప్పటికప్పుడు ఉపాధ్యాయులు ఏమి తేల్చుకోలేక పోయారు. వారం రోజుల తర్వాత ఉపాధ్యాయులు ఒక కోరిక కోరారు. తరచుగా కరెంటు పోవడం వల్ల విద్యార్థులకు ప్రయోగ శాలలో ఇబ్బందులు కలుగుతున్నాయి, చార్జింగ్ లైట్లు ఇప్పించాలని కోరారు. చార్జింగ్ లైట్లు ఏ విధంగా సరిపోతాయని భావించిన మోహన్‌రావు రూ.2 లక్షలు ఖర్చు చేసి సోలార్ ప్లాంటను ఏర్పాటు చేశారు.

5 సంవత్సరాల్లో రూ.20 లక్షలు..

2012 నుంచి ఇప్పటి వరకు పాఠశాలకు దాదాపు రూ.15లక్షలు, గ్రామానికి రూ.5 లక్షలను మోహన్‌రావు ఖర్చు చేశారు. పాఠశాలలో రూ.2 లక్షలతో సోలార్‌ప్లాంట్, రూ.8 లక్షలతో ఆడిటోరియం. గ్రంథాలయం, స్పోర్ట్స్ కిట్‌లు, విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు, భోజనానికి ప్లేట్లు ఇలా ఎన్నో వసతులను సమకూర్చుతూనే ఉన్నారు. తన మనమడు శౌర్య పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం పాఠశాలలో చదువుకుంటున్న 465 మంది విద్యార్థులకు రూ.1 లక్షతో పుస్తకాల బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి మినీ ట్యాంకు కావాలని విద్యార్థులు కోరడంతో.. తప్పకుండా కట్టిస్తానని హామీ ఇచ్చారు. పనులు కూడా ప్రారంభింపజేశారు. కేవలం పాఠశాలకే కాదు.. గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.5 లక్షలు ఖర్చు చేశారు. మూడు మినీ ట్యాంకులను నిర్మించాడు. మార్చాల గ్రామ ఎడ్యూకేషనల్ సొసైటీ కోసం తన వంతుగా రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఇదే గాకుండా ఇదే పాఠశాలలో 10 వరకు చదువులో అత్యున్నత ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సింధూ..ఇంటర్ విద్య కోసం దాదాపు రూ.1లక్ష వరకు విరాళంగా అందించారు. ట్రిబుల్ ఐటీలో చదువుకుంటున్న గ్రామ పేద విద్యార్థిని అనితను చదువు పరంగా దత్తత తీసుకుని సహాయం అందిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే..పదవతరగతి విద్యార్థులకు ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక తరగతులు ఈ నెల 17 నుంచి ప్రారంభం అవుతున్న తరుణంలో వారికి ఇబ్బందులు కలుగకుండా ఉదయం వేళల్లో 87 మంది విద్యార్థులకు ప్రతినిత్యం రెండు నెలల పాటు టిఫిన్ ఏర్పాటు కూడా చేశారు. ఉన్నత పాఠశాలతో పాటు, ప్రాథమిక పాఠశాలకు కూడా బెంచీలు సమకుర్చారు. గ్రామ గ్రంథాలయానికి పుస్తకాలు, నిర్వహణకు వలంటీర్‌ను కూడా నియమించారు.



తన కష్టాలు ఎవరూ పడొద్దని..

బీఈడీలో చేరిన మోహన్‌రావు విజయలక్ష్మీని పెళ్లి చేసుకున్నాడు. వివాహం జరిగిన సంవత్సరానికే ఎల్ఐసీలో ఉద్యోగం వచ్చింది. ముగ్గురు కూతుళ్లు, కొడుకును సంతానంగా పొందిన మోహన్‌రావు తాను పడ్డ కష్టాల గురించి ఎన్నడు మరిచిపోలేదు. అందుకే కొడుకు కూతుళ్లను బాగా చదివించారు. తాను సంపాదించిన ప్రతి పైసాను వారి చదువులకు ఉపయోగించారు. వారిని ప్రయోజకులను చేసి పెళ్లిళ్లు చేశారు. ఇద్దరు కూతుళ్లు న్యూజిలాండ్‌లో మరొక కూతురు బెంగుళూరులో స్థిరపడగా..కొడుకు, కోడలు అమెరికాలో స్థిరపడ్డారు. అందరు జీవితంలో స్థిరపడ్డా.. ఏదో వెలితి మోహన్‌రావును వెంటాడేది. తాను చదువుకునే కాలంలో పడ్డ కష్టాలు పదే పదే గుర్తుకు వచ్చేవి. పుస్తకాలు, కాఫీలు.. చదువకునే వెసులుబాటు లేక పడ్డ ఇబ్బందులు పదే పదే గుర్తుకు వచ్చేవి. ఏదో ఒకటి చేయాలి, పదిమందికి ఉపయోగ పడే చేసి, తన వల్ల సహాయం పొందుతున్న వారి కళ్లల్లో సంతోషం చూసి తాను ఆనందం పొందాలని పదే పదే భావించేవారు. చివరకు 2011లో ఒక సంవత్సరం ముందుగానే ఉద్యోగం నుంచి పదవీ విరమణ తీసుకున్నారు.


మోహన్‌రావు కట్టించిన ఆడిటోరియం


పాఠశాలలో ఏర్పాటు చేసిన సోలార్‌ప్లాంట్


పుస్తకాల కొరకు ఏర్పాటు చేసిన బీరువాలు

ఊరికి ఒక్కరుంటే చాలు



మోహన్‌రావు వంటి వారు ఊరికి ఒక్క రుంటే చాలు. ఊరుతో పాటు పాఠశాల కూడా అభివృద్ధి పథంలోకి వస్తుంది. పదో తరగతి విద్యార్థులకు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తాం. నాలుగు సంవత్సరాల నుంచి దాతల సమకారంలో విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం కాస్త ఇబ్బంది అయ్యేటట్లు ఉందని మోహన్‌రావు దృష్టికి తీసికెళ్లగానే..ఏర్పాటు చేద్దామని చెప్పడగంతో ఆయనకు విద్యార్థుల పట్ల ఉంత ప్రేమ ఉందో అర్థమవుతుంది.

– వివేకానంద, హెచ్‌ఎం

విద్యార్థులతో సంతోషంగా..



పాఠశాలకు వచ్చినప్పుడల్లా మోహన్‌రావు సార్ మాతో సంతోషంగా మాట్లాడుతారు. బాగా చదువుకుంటున్నారా.. పాఠశాలలో ఏవైన ఇబ్బందులు ఉన్నాయా అని అడుగుతారు. ఆయన దృష్టికి ఏ సమస్య తీసుకువచ్చినా తీరుస్తారు. వెనుకబడ్డ విద్యార్థుల కోసం పాఠశాల అనంతరం ప్రైవేటు టీచర్‌ను కూడా ఏర్పాటు చేశారు.

– జావేద్, 10వ తరగతి విద్యార్థి

బాగా చదువుకోవాలి అంటారు..



మోహన్‌రావు సార్ ఎప్పుడు పాఠశాలకు వచ్చినా బాగా చదువుకుంటున్నారా అని ప్రశ్నిస్తారు. మా అందరితో మాట్లాడతారు. మా పాఠశాలలో ఆడిటోరియం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి వారం ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నాం. ఆటల కొరకు కూడా చక్కని మైదానాన్ని ఏర్పాటు చేశారు.

– మైత్రి, 10వ తరగతి విద్యార్థిని

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యు యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

నాగర్‌కర్నూల్

ntnews.com ntngkl.com



నంది వడ్డేమాన్‌లో శనైశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

శనైశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి : మండలంలోని నంది వడ్డేమాన్‌లోని శనైశ్వరస్వామిని శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శనైశ్వరస్వామికి నువ్వుల నూనెతో తైలాభిషేకాలు, నల్లటి వస్త్రాలు సమర్పించడంతో పాటు జిల్లేడు పూలతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా సమీపంలోని రామలింగేశ్వర ఆలయం లోని శివలింగానికి క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శాంతాకుమార్, వెంకటేష్, చంద్రయ్య, వీరశేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

బిజినేపల్లి : మండలంలోని పాలెం, వట్టెం గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు శనివారం కొనసాగాయి. దేవాలయాల్లో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రాల మధ్య స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సండడి రంగారెడ్డి, చైర్మన్ నర్సింహస్వామి పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై కవర్ల పంపిణీ

తాడూరు : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం 50 శాతం సబ్సిడీపై వచ్చిన కవర్లను ఏఈవో కల్యాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై ఒక్కొక్క కవరుకు రూ.1350లు చొప్పున చెల్లిస్తే కవరు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇంత సబ్సిడీపై ఇన్ని కవర్లు రాలేదని, ఇప్పుడు అవసరం ఉన్న వారు 50 శాతం డబ్బులు చెల్లించి తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కవర్లు పొందాలనుకున్న రైతులు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, వీఆర్వోతో ధ్రువీకరణ తీసుకొని వస్తే ఈ కవర్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈవో సూచించారు.

పశువులకు గాలికుంటు టీకాల పంపిణీ

తాడూరు : మండలంలోని చర్లఇటిక్యాల, యత్మతాపూర్ గ్రామాల్లోని పశువులకు శనివారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేసినట్లు పశువైద్య అధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 518 పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ టీకాల పంపిణీ ఈ నెల13వ తేదీ వరకు వేస్తామని, కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్, మధు, ఆసియాబేగంలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వెజ్ బిర్యానీ

తిమ్మాజిపేట : ప్రభుత్వ పాఠశాలలో ప్రతి శనివారం వెజ్ బిర్యానీ విద్యార్థులకు పెట్టాలని ప్రభుత్వ సూచన మేరకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం విద్యార్థులకు వెజిటేబుల్ బిర్యానిని తయారు చేసి వడ్డించారు. వెజ్ బిర్యాని పెట్టడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుమ్మకొండలో వాటరింగ్ డే

తిమ్మాజిపేట : గుమ్మకొండలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం వాటరింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెట్లకు నీళ్లు పట్టారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.ఇందిరానగర్ తండాలో కూడా వాటరింగ్ డే నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు శివప్రసాద్, సీఆర్‌పీ మల్లారెడ్డి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన

తెలకపల్లి : మండలంలోని ఆలేరు, పెద్దూరు గ్రామాలను శనివారం ఎంపీడీవో కాళిందిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాలు స్వచ్ఛతగా ఉండేటట్లు చూడడం అందరి బాధ్యత అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి ఎస్‌బీఎం ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆలేరులో నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను, పెద్దూరులో హరితహార కార్యక్రమంలో నాటిన మొక్కలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులుతోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మన సంస్కృతి, సంప్రదాయాలకు..

ముగ్గులు ప్రతిబింబాలు

- ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ముగ్గుల పోటీలు



తెలకపల్లిలో మహిళ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తెలకపల్లి : ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని సర్పంచులు నిర్మలా లక్ష్మారెడ్డి, సాయిపల్లవిలు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శనివారం ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని, మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళల కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్న ఎంజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులకు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కవిత, రెండో బహుమతి జోత్స్న, మూడో బహుమతి సరితలు గెల్చుకున్నారు. వీరికి 12వ తేదీన నాగర్‌కర్నూల్‌లో బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాగ్యమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, జాగృతి నాయకురాళ్లు నర్మద, జూనియర్ కళాశాల అధ్యాపకురాలు లక్ష్మి, టీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, స్టాలిన్, చెన్నయ్య పాల్గొన్నారు.

మన సంస్కృతికి చిహ్నాలు

నాగర్‌కర్నూల్ రూరల్ : ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలని మార్కెట్ చైర్మన్ నల్లగంటి వెంకటయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డిలు అన్నారు. ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని వనపట్ల, ఉయ్యలవాడ, శ్రీపురం గ్రామాల్లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వనపట్ల పోటీల్లో మొదటి బహుమతి లావణ్య, రెండో బహుమతి బన్ని, మూడో బహుమతి పద్మలు గెలుచుకున్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, విజయ్‌రావు, రవీందర్, సుదర్శన్ పాల్గొన్నారు. శ్రీపురంలో మొదటి బహుమతి వసంత, రెండో బహుమతి ప్రవంతిలు గెలుచుకున్నారు. ఉయ్యలవాడలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇక్కడ పోటీలో పాల్గొన్న వారందరికీ 250 గ్రాముల ఆచారి ఆయుర్వేదిక్ టీపొడి ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమాల్లో ఉయ్యలవాడ సర్పంచ్ మనోహరమ్మ, ఎంపీటీసీ జయశ్రీ, టీఆర్‌ఎస్ మండల నాయకులు రమేష్‌గౌడ్, వార్డు సభ్యులు మల్లికార్జున్, అచ్యుతారెడ్డి, నాగరాజు ఉప సర్పంచ్ సలీం, వార్డు సభ్యులు మహేష్, యోగానందరెడ్డి, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గందం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

బిజినేపల్లి : మండలంలోని ఖానాపూర్‌లో శనివారం ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాజిపేట ఎంపీపీ జయ లక్ష్మి, జడ్పీటీసీ సువర్ణలు ఈ ముగ్గుల పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనా లన్నారు. మహిళలను ప్రోత్సహించడం కోసమే ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను కనబర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీలలో ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమలత, కవిత, సంధ్యారాణి, తిరుపతయ్య, శ్రీనివాస్‌గౌడ్, పద్మ, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో ..

తిమ్మాజిపేట : సంక్రాంతిని పురస్కరించుకొని ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో భాగంగా శనివారం మండలంలోని చేగుంట, ఆవంచ, నేరళ్లపల్లిలలో ముగ్గుల పోటీలను పెట్టారు. ఈ పోటీలలో మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను, పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయలక్ష్మి, జడ్పీటీసీ సువర్ణ, సర్పంచులు సుమలత, కాంతయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, జోగు ప్రదీప్, ఎంపీటీసీలు జంగయ్య, అనురాధ, వేణుగోపాల్‌రావు, జోగు ప్రదీప్, జంగిరెడ్డి, మోహనాచారి, అంజన్‌కుమార్, బాలరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మితోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వనపట్లలో ముగ్గులు పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు



ఉయ్యలవాడలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



తిమ్మాజిపేట : మహిళలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

10 నుంచి కబడ్డీ పోటీలు



విలేకర్లతో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

తిమ్మాజిపేట : సంక్రాంతి సందర్భంగా ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 10నుంచి 12 వరకు తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండలాధ్యక్షుడు రవింద్రనాథ్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ జయలక్ష్మి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో ప్రతి గ్రామం నుంచి ఒక టీం చొప్పున 25 పంవత్సరాలలోపు యువకులు పాల్గొనాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను స్థానిక టీఆర్‌ఎస్ నాయకులకు అందజేయాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ గొర్ల సువర్ణ, సర్పంచ్ కవిత, టీఆర్‌ఎస్‌నేత జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

తిమ్మాజిపేట : మండలంలోని గొరిట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ చక్కగా పాఠాలు చెప్పారు. కలెక్టర్‌గా శ్రీకాంత్, హెచ్‌ఎంగా జ్యోతి, జేసీగా ఇంద్రజ, డీఈవోగా శిరీష, ఎంఈవోగా మౌనికలతో పాటు యాభై మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొని పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారాలు ఇస్తామని ప్రకటించారు. అనంతరం మంచి ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఎస్‌ఎంసీ చైర్మన్ చెన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం



నర్సన్నగుట్టపై శ్రమదానం చేస్తున్న అప్పాజిపల్లి యువకులు

తిమ్మాజిపేట : ఉత్సవాలు జరుగనున్న అప్పాజిపల్లి నర్సన్నగుట్టపై శనివారం యువకులు శ్రమదానం చేశారు. గుట్టపైకి వెళ్లే దారిలో పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డుపై మొరంచల్లి చదును చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రారెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, యువకులు భాస్కర్‌రెడ్డి, సుందరయ్య, మహిపాల్, రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, జంగిరెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పంటను పరిశీలించిన అధికారులు


తాడూరు : మండల కేంద్రంలోని రామస్వామి, ఈశ్వరయ్య అనే రైతులకు చెందిన వేరుశనగ పంటను శనివారం ఏఈవో కల్యాణి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా ఈ రైతుల పొలాలను ఎంపిక చేశామని, ఇట్టి పొలంలో కే6 పల్లిపంటను సాగు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికి ఈ పొలంలో పంటను మూడుసార్లు పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, శివప్రసాద్, ఫయాజ్ పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన స్వాములు

నాగర్‌కర్నూల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో గల శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సన్నిధిలో శనివారం గురుస్వామి రంగయ్యస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల ఇరుముడి వేడుక ఘనంగా జరిగింది. ఈసందర్భంగా గురుస్వాములు రంగయ్య, బాలస్వామి, తిరుపతయ్యతోపాటు ఆలయ పూజారి విజయ్ కన్యస్వాముల సమక్షంలో పట్టణానికి చెందిన 60 మంది అయ్యప్పస్వాములు ఇరుముడిని ధరించి శబరిమల బయలుదేరారు. ఈ కార్యక్రమంలో భీరం హర్షవర్ధన్ రెడ్డి స్వామితోతోపాటు భక్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | **కోణార్క్** 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మికళ** సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE **శశికళ** సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | **ప్రశాంత్** 70 ఎంఎం - సికింద్రాబాద్ | **స్వప్న** కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా	ASIAN ATTAPUR M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX VIJAYA LAKSHMI L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి	INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR CINEMAS పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి	PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
			GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	అంబ - మెహదీపట్నం	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
రంగ - జీడిమెట్ల	శ్రీదేవి - ఆర్.సి.పురం	ఆరాధన - తార్నాక	SVC మహాలక్ష్మి - కొత్తపేట్
విమల్ - బాలానగర్	రాజ్యలక్ష్మి - ఉప్పల్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	కుమార్ 70- కాచిగూడ
విష్ణు - వనస్థలిపురం	సంతోష్ 70- అబిడ్స్	మెట్రో - బహదూర్‌పుర	రుక్మిణి - పటాన్‌చెరు
	శివరంజని - ఇస్నాపూర్	శ్రీ సాయిపూజ - సూరారం	లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS **GLOBAL CINEMAS LLP**

మద్యం దుకాణాల తనిఖీ

అమ్రాబాద్ : మండల కేంద్రంలో గల భవాని మద్యం దుకాణంలో అధిక ధరలకు అమ్మకాలు చేపడుతున్నారని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ తనిఖీ విభాగం సీఐ పరమేశ్వర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మద్యంలో ఆల్కహాల్ శాతాలను పరిశీలించారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నడుస్తున్నాయని అధిక ధరలకు మద్యం దుకాణ యజమానులు నడిపిస్తున్నారని ఈ సందర్భంగా పలువురు మద్యం ప్రియులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతోపాటు నకిలీ మద్యం అమ్ముతున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై సీఐ తగిన వివరణ ఇచ్చారు.

భవన నిర్మాణ పనుల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

లింగాల : మండలం కేంద్రంలో ఓ భవన నిర్మాణ పనులు చేస్తుండగా ఇద్దరు కార్మికులు అంకాలు, నర్సింహ్మ ప్రమాదవశత్తు కిందపడి తీవ్ర గాయాలకు గురైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కార్మికులు నిలబడి ఉన్న కర్ర విరగడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన వీరిని అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ తరలించారు.

ఆటో బోల్తా : తప్పిన ప్రమాదం

ఉప్పునుంతల : ఉప్పునుంతల, అచ్చంపేట ప్రధాన రహదారిలో గల మల్లప్ప వాగు సమీపంలో శనివారం ఆటో అదపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవ్వరికి ప్రాణాపాయం జరుగలేదు. డ్రైవర్ సాయిబాబతో పాటు లింగమయ్య ఇరువురు శివ మాలధారణ చేశారు. అచ్చంపేట నుంచి పూజ సామగ్రి, స్వాములకు కావల్సిన సరుకులు తీసుకొని ఉప్పునుంతలకు వస్తుండగా మార్గమధ్యలో ఆటో బోల్తాపడింది.



మాట్లాడుతున్న శిక్షకులు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, చిత్రంలో కలెక్టర్ శ్రీధర్

ప్రతికూలాన్ని అనుకూలంగా మార్చుకోవాలి

- అప్పడే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు
- అభ్యర్థులకు సూచించిన కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్‌టౌన్ : విద్యార్థులు తమకు ఉన్న ప్రతి కూల సమస్యలను అనుకూలంగా మార్చు కొని మసలుకు న్నప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. చేస్తున్న పనిని విశ్లేషించుకొని అనుకూ లంగా మార్చుకోవాలన్నారు. అలాంటి సమయంలో విజయాలను అందిపుచుచకోగలుగుతామని చెప్పారు. స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో గత నెలరోజులు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ ఏడు కొండలు కోచ్‌గా కొనసాగుతున్న గ్రూప్ పరీక్షల ఉచిత కోచింగ్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఏ విధంగా సంసిద్ధులు కావాలో ఉద్బోధించారు. నేను కూడా సాధించగలను అనే ఆలోచన విధానంతో అనుకూలంగా మార్పు తెచ్చుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ముందుగా తనపై తనకు నమ్మకం ఏర్పడినపుడే ఏదైనా విజయం తమ వశం అవుతుందన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇది అత్యంత అవసరమన్నారు. లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ప్రణాళిక రచించుకొని ఏది ఎప్పుడు ఎంత సమయం కేటాయించి చదువుకోవాలో ఆలోచించుకొని ఆ విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఏ లక్ష్యాన్నైనా చేరుకోవాలంటే 25 ఏళ్లలోపు సాధిస్తే మిగతా జీవితాన్ని ఆనందంగా అనుభవించవచ్చన్నారు. ప్రస్తుత 25 ఏళ్లు సుఖ పడాలనుకుంటే మిగతా వయస్సులో బాధపడాల్సి ఉంటుందన్నారు. విత్తనం వేస్తేనే మొలక ఏవిధంగా వస్తుందో కష్టపడితేనే విజయం లభిస్తుందనే విషయాన్ని ఎప్పుడు గుర్తించుకోవాలని తెలిపారు. జీవితంలో జయాపజయాలు సహజమేనని, పిల్లవాడు లేచి నిలబడడానికి ఎన్నిసార్లు కిందపడినా మళ్లీ మళ్లీ నిలబడేందుకు ఏ విధంగా ప్రయత్నం చేస్తాడో లక్ష్యాలను చేరుకునేందుకు, విజయం కోసం మళ్లీ, మళ్లీ ప్రయత్నం చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఎక్సైజ్ సీ.ఐ ఏడుకొండలు మాట్లాడుతూ తరగతులు ప్రారంభించినప్పుడు 150 మంది వచ్చారని, ప్రస్తుతం 755 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. మహబూబ్‌నగర్, అమ్రాబాద్, మద్దిమడుగు తదితర ప్రాంతాల నుంచి అభ్యర్థులు వస్తున్నారన్నాని వెల్లడించారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో రామమోహన్‌రావు, పాఠశాల హెచ్‌ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ పరీక్షల శిక్షణా కార్యక్రమానికి హాజరైన అభ్యర్థులు

ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

- పల్లెనిద్రలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- హాజరైన టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి రాములు
- కాంగ్రెస్, టీడీపీలకు చెందిన 200మంది టీఆర్‌ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే గువ్వల, మాజీ మంత్రి రాములు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న నేతలు

అమ్రాబాద్ : ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారులకు సూచించారు. శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పదర మండలంలోని చిట్లంకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని కల్యాణలక్ష్మి, షాదిముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయవంటి మహోన్నత కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. తెలంగాణకు ప్రపంచ ఖ్యాతి చేకూర్చడంలో సఫలమైందని, గత 60 ఏళ్ల పాలకులు చేయలేనిది మూడున్నర ఏళ్లలో సీఎం కేసీఆర్ చేశారని ఆయన వెల్లడించారు. చిట్లంకుంట గ్రామాభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నామని తక్షణమే గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్తున్నారని వాటిని ప్రజలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అమ్రాబాద్ మండలానికి సాగునీరు తెచ్చేందుకు హర్నిశలు కృషిచేస్తున్నామని వివరించారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి రాములు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ఇది చేతల ప్రభుత్వం అన్నారు. అన్ని పనులను పూర్తిచేశాకే ఓట్ల కోసం గ్రామంలో అడుగుపెడతామని నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఎమ్మెల్యేతో కలిపి పనిచేస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం కాంగ్రెస్, టీడీపీలకు చెందిన 200 మంది టీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ రాంబాబు, సీనియర్ నేతలు విష్ణుమూర్తి, రవీందర్ రెడ్డి, మహేష్, చంద్రు, పాపయ్య, పర్వతాలు, శ్రీశైలం బాలయ్య, తిరుపతయ్య, రవి, చక్రు, బాలు, వెంకట్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్లమలలో డిప్యూటీ సీఎం

కడియం శ్రీహరి పర్యటన

- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభాలు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నల్లమలకు మొదటిసారి విచ్చేయుచున్న ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అధికారులు, పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని అమ్రాబాద్, అచ్చంపేట మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కడియం శ్రీహరి ఆదివారం ఉదయం 9:15 హైదరాబాద్ బంజారహిల్స్ నుంచి బయలుదేరుతారు. ఉదయం 11:30 గంటలకు పదర మండలం రాయలగండి వద్దకు చేరుకుంటారు. అక్కడ ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మధ్యాహ్నం 12:15 గంటలకు అమ్రాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనంలో పాల్గొంటారు. అక్కడి నుంచి మధ్యా హ్నం ఒంటి గంటకు అచ్చంపేట అటవీశాఖ అతిథిగృహానికి చేరుకొని మధ్యాహ్న భోజనం చేస్తారు. మధ్యాహ్నం 2గంటలకు పట్టణ వాసుల దాహార్తి తీర్చేందుకు రూ. 37 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మిషన్ భగీరథ పథకం పనులు ప్రారంభించేందుకు పట్టణంలోని మధురనగర్ స్మృతివనం నందు శంకుస్థాపన చేయనున్నారు. 3 గంటలకు పట్టణంలోని అంగిరేకుల ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం హైదరాబాద్‌కు వెళ్తాని ఎమ్మెల్యే గువ్వల తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కడియం నల్లమల పర్యటన సందర్భంగా పోలీసు శాఖ తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో వెంకటయ్య

చెంచులకు డబుల్ బెడ్‌రూంల కోసం ప్రతిపాదనలు

- చెంచు రైతులకు 250 కాడెద్దులు అవసరం..
- బౌరాపూర్ జాతరకు రూ. 30 లక్షల ప్రతిపాదనలు..
- విలేకరులతో ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్య

అమ్రాబాద్ రూరల్ : మన్ననూర్ ఐటీడీఏ పరిధిలో గల ఐదు జిల్లాలో ఉన్న ఆదిమజాతి గిరిజనులైన చెంచులకు 1205 డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్య తెలిపారు. శనివారం ఆయన ఐటీడీఏ కార్యాలయంలో విలేకరులతో మాట్లడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి గత రెండు రోజుల క్రితం గిరిజన ప్రిన్సిపాల్ సెక్రటరీ మహేష్‌దత్ హెక్కా, గిరిజన మంత్రి చందులాల్, గృహ నిర్మాణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్థిక మంత్రివర్యులు ఈటల రాజేందర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఐటీడీఏ పరిధిలో ఆయా జిల్లాలోని చెంచుల జనాభా ప్రతిపదికన నాగరకర్నూల్ జిల్లాకు 1081, వికారాబాద్ జిల్లాకు 116, నల్లగొండ జిల్లాకు 29, మహబూబ్‌నగర్ జిల్లాకు 60, రంగారెడ్డి జిల్లాకు 22 చొప్పున మొత్తం 1205 డబుల్‌బెడ్ రూంలు అవసరం ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటు అయిన తరువాత ఐటీడీఏలో సిబ్బంది కొరత ఉండటం వలన అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్న దరిమిల నూతనంగా 09 సోస్టులు మంజూరు చేయాలని ఆర్థిక శాఖ అనుమతుల కోసం ప్రభుత్వానికి రాయడం జరిగిందని చెప్పారు. అలాగే గిరిజన వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకుగాను ఐదు జిల్లాలోని రైతులకు 250 వ్యవసాయ కాడెద్దులు అవసరం ఉందని, వాటి కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామన్నారు. అందుకు మంత్రులు, అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే వచ్చె నెలలో జరిగే చెంచుల ఆడబిడ్డ బూరమ్మ జాతరకు ఇప్పటికే ప్రభుత్వం రూ. 10 లక్షలు ముందస్తుగా మంజూరు చేసిందని, అవి జాతర ఏర్పాట్లకు సరిపోవడం లేదని, గతేడాది జరిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనంగా రూ. 20 లక్షలు మంజూరు చేయాలని గిరిజన కమిషనర్, గిరిజన ప్రిన్సిపాల్ సెక్రటరీలకు ప్రతిపాదనలు పంపించిన విషయం గుర్తు చేశారు. ఈ నెల 11న ఐటీడీఏ కార్యాలయంలో కలెక్టర్‌తో సమీక్షా సమావేశం జరుగుతుందని, ఇందులో బౌరాపూర్ జాతరకు సంబందించిన ఏర్పాట్లపై చర్చ జరుగుతుందని వివరించారు.